REGD. NO. A. 18

విడిప్రతి 0-20 న. పై.

శుక్రవారం 28-12-62

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 34] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 52

రెండునాల్కల డాంగే!

ఇండియా - చైనాలలో దురాక్రమణదారు ఎవరు అని భారత కమ్యూ నిస్టుపార్టీ అధ్యక్షుడు కామ్రేడ్ డాంగేని లండన్‌లో ప్రశ్నిస్తే: ఇరు పురూ పరస్పరం ఆరోపించుకుంటున్నారు అని సమాధానం చెప్పాడు. దేశంలో వుండగా చైనా దురాక్రమణదారు అనిచెప్పి, తీర్మానం చేయించిన డాంగే, లండన్‌లో నాలుకమార్చాడంటే, కమ్యూనిస్టుల దేశభక్తి ఏపాటిదో గ్రహించవచ్చు. ఈ రెండునాల్కలవారిని నమ్మడం ఎట్లా?

సిక్కిం భూటాన్లమీద క్రొత్తగా చైనా కన్ను?

టిబెట్‌లో మన సరిహద్దుపొడవునా చైనా సైనిక సంచలనం

నేఫాలో వుపసంహరణ-లడక్‌లో తిష్ఠ:

సరిహద్దు సమరంలో ఈ వారంలో చెప్పుకోదగిన విశేషాలేమీలేవు.

నేఫాలో మన యుద్ధఖైదీలను స్వాధీనం చేయడం యింకా కొనసాగుతూనే వున్నది. ఈరోజు (28 తేది) బొంగ్ అనే గ్రామంలో మరొక 106 మంది ఖైదీలను చైనా రెడ్ క్రాస్‌సంఘం భారత రెడ్‌క్రాస్ సంఘానికి అప్పగిస్తున్నది. బొంగ్, మెక్‌మహాన్ రేఖకు షుమారు 15 మైళ్ళ దూరంలో, అక్టోబరు 25 తేది చైనీయులు ఆక్రమించిన తవాంగుకు తూర్పుగా వున్నది. దీనినిబట్టి ఆక్రమించిన నేఫా ప్రాంతాన్ని చైనా ఖాళీచేయడం దాదాపు పూర్తికావస్తున్న దన్నమాట. పడమర దవాంగ్ జాంగ్, తూర్పున వాలాంగ్, మదూకా, లిసికింగ్ లను చైనా వదలివెళ్ళింది. ఈ కేంద్రాలను మన ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, సివిల్ పరిపాలనను నెలకొల్పినది. చైనా సైన్యాలనుకుతు, మన ప్రభుత్వాధికార్ల ప్రవేశానికి మధ్య ఎంతో వ్యవధి వుండడం లేదు. భారత సివిల్ పరిపాలన నెలకొన్న ప్రాంతాలలో పరిస్థితులు మామూలుకు వస్తున్నట్లు వార్తలు చెప్తున్నవి. అయి

సర్వశక్తులనూ సమీకరించి శత్రువును ఎదుర్కొనండి

పల్నాడు, బొబ్బిలి శౌర్యాలను మరపించే చిశూల్ వీరగాధ

ప్రాంతాలలో కొండజాతిప్రజలు మన అధి కార్లకిస్తున్న స్వాగతాలనుబట్టి చైనా ఆక స్మిక దాడితో నిర్జనమైన ఈ గ్రామాలన్నీ తిరుగా త్వరలో కళకళలాడగలవని ఆశించ వచ్చు. చైనా దాడివల్ల ఈ కొండజాతి

—కొరవ 12-వ పేజీలో



లడక్ ముఖ్యపట్టణమైన లేహ్ ను ప్రధాని శ్రీ నెహ్రూ, రక్షణమంత్రి శ్రీ చవాన్‌లు సందర్శించారు. అచ్చటి మన సైనికులను ప్రధాని సందేశమివ్వడం పై చిత్రంలో చూడవచ్చు.

అల్లూరికి మంత్రిత్వ ఆహ్వానం?

హైదరాబాదు లేఖ
మా విలేఖరి

మాజీమంత్రి వర్గీయముఠా నాయకుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును మంత్రి వర్గంలో చేరవలసిందిగా ముఖ్యమంత్రి తరఫునుండి ఒత్తిడి ప్రారంభమైనట్లు అత్యంత విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

స్వాష్ట్రరాజకీయాలలో గురుపుకు మించిన శిష్యుడు అనిపించుకున్న మన ముఖ్య మంత్రికి అల్లూరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలనే ఆలోచన కలిగిందంటే మరో సంవత్సరంలో ముందు జరుగబోయే పరిణామాలకు ఇది ఒక కాపుదలవర్యగా తోచినా తోచివుండవచ్చు. అత్యంయిక స్థితిలో గూడా, అవాంతరాలను అధిగమించి, పదవిప్రస్థలోకి తొంగిచూడగల రాజకీయ దూరదృష్టివున్న కొద్దిమంది రాష్ట్రనాయకులలో శ్రీ సంజీవరెడ్డిగారొకరు.

సంవత్సరంక్రితం అల్లూరిని తప్ప మరెవ్వరినైనా మంత్రివర్గంలోకి తీసుకునేందుకు మాత్రమే సంసిద్ధులైన ముఖ్యమంత్రి, సరిగ్గా సంవత్సరం పూర్తిగా తిరక్కముందే, అల్లూరిని ఒక్కరినే మంత్రివర్గంలో చేరమని కోరడానికి తయారౌతున్నారంటే రాష్ట్ర రథచోదకుడు మార్గాంతర ఆవరోధాలను వేటినో పసిగట్టి, వాటి నివారణకు యిది ఒక అస్త్రంగా ప్రయోగించదలచా రేమో ఎవరికెరుక?

మనముఖ్యమంత్రి, తాను ఎంత నిర్మొగమాటంగా మాట్లాడేవాడినని చెప్తున్నా రాజకీయవ్యవహారాలలో మాత్రం నిష్కాపట్యం, నియమ నిబంధనలు లేవని విశ్వసించే శిష్యాయికోవకు చెందినవారు గాక, అల్లూరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలనే ఆలోచనవెనుక అనేకవిషయాలు ఒకదానివెనుక చక్రభ్రమణంగా దొర్లితొలంచవచ్చును.

ఈమధ్య కొంతకాలంగా మంత్రులలోనే ఒకవిధమైన చింత ఆలోచనలు బయలు దేరినాయట. మంత్రిఅయినవాడు యిక ఆశించదగింది ముఖ్యమంత్రిత్వ మేగదా? అందరికీ, ఇలాంటి ఆశ అంకురం వున్నా లేకున్నా, మన యీనాటి మంత్రులలోనే ముగ్గురు, నల్గురు ఆశాజీవులైన మంత్రిపుంగవులు లేకపోలేదట. వారంతా, యిపరి దోరణిలోవారు, యధోచితరీతి కలుపుకం

—కొరవ 7 వ పేజీలో

MAXIMUM BEAUTY HIDES IN

NYLEX TERYLENE



Rayavarapu Sankariah & Sons,

CLOTH MERCHANTS

TRUNK ROAD Telephone: 138. NELLORE.

జమీన్‌రైతు
సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు „ 6-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

జమీన్‌రైతు
శ్రీ శుభకృత్ మార్గశిర శు విదియ
శుక్రవారం 28-12-1962

కావలిలారీప్రమాదం

25 తేది రాత్రి కావలి సమీపంలో ట్రంకురోడ్డుమీద జరిగిన లారీ ప్రమాదమంతటి దారుణమైన, ఘోరమైన సంఘటన ఇటీవలి సంవత్సరాలలో నెల్లూరుజిల్లాలో జరగలేదు. ఈ ప్రమాదంలో డ్రైవరుతోసహా లారీలోని అరుమంది చితికిపోయారని విని శోకించని మా సహృదయం వుండదు.

పన్నెండేళ్లక్రితం సూళ్లూరుపేట మెయిల్ ప్రమాదంలో మరణించినంతమంది, ఈ ఒక్క చిన్న లారీ ప్రమాదంలో విగతజీవులైనారంటే, అది ఎంత ఘోరమైనదో బోధపడుతుంది. జిల్లాలో ఎన్నో బస్ ప్రమాదాలు జరిగాయి, లారీప్రమాదాలు సంభవించినాయి; కాని ఒక్క ప్రమాదంలో ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం ఎప్పుడూ జరగలేదు.

ఈ దుస్సంఘటనకు కారణం హైవేస్‌శాఖ నిర్లక్ష్యమేననేది వివాదరహితమైన విషయం. కావలికి ఉత్తరంగా ట్రంకురోడ్డులో కొంతభాగం రాకపోకలకు మూసివేయబడి, ప్రక్కగా డైవర్షన్ రోడ్డు నిర్మించబడింది. పాతరోడ్డులో వర్షపునీరు పోవుటకు కాలువలు మూతపడుగులలోకు కాలువ త్రవ్వబడింది. కాని ఆ రోడ్డుకడ్డంగా రాకపోకలను నిరోధించుటకు ఎలాంటి ఏర్పాటులేదు. కనీసం రెండు తారుడబ్బాలనో, ఒక ఎర్రదీపాన్నో రోడ్డుకడ్డంగా వుంచలేకపోయింది హైవేస్‌శాఖ. అందువల్లనే లారీ నేరుగాపోయి ఈ విపత్తులో చిక్కుకున్నది. ఆరు నిండు ప్రాణాలు హరీ అన్నవి.

ఈ ప్రమాదానికి ఏ ఒక్కఅధికారి, లేక ఏ ఒక్కవ్యక్తి కారకుడని, బాధ్యుడని పేరుపెట్టి ఆరోపించలేము. కాని మొత్తం బాధ్యత హైవేసుశాఖ స్వీకరించక తప్పదు. ఇది సహించదగింది గాదు, క్షమించదగిందిగాదు.

ఈ ఒక్కచోట, ఒక్కవిషయంలోనేగాదు. రోడ్ల నిర్వహణలో, నిర్మాణంలోగూడా హైవేసుశాఖ యెంతవరకు సమర్థవంతముగా, శ్రద్ధగా వున్నదనేది గూడా సందేహమే. గతవారం సంచికలో మా విలేకరి వ్యాఖ్యానించినట్లు హైవేసు శాఖ అశ్రద్ధకు, అసమర్థతకు గుడూరు వంతెనలు, రోడ్లు అద్దంపడతవి. ప్రక్కరాష్ట్రాలతో పోల్చితే మన హైవేసు శాఖ సిగ్గుపడవలసివుంటుందేమో!

నిద్రాణంలోవున్న ఆంధ్ర హైవేసుశాఖను చైతన్యవంతం చేయవలసిన అవసరం యెంతైనావున్నది. కావలివద్ద ప్రదర్శితమైన నిర్లక్ష్యం; జరిగిన హృదయవిదారకమైన ప్రాణనష్టం ఇకముందెన్నడూ జరుగకుండునట్లు చర్యలు తీసుకోవడం; ఇప్పటి నిర్లక్ష్యానికి ఎవరుబాధ్యులోగూడా విచారణ జరపడం అవసరం. కావలి విషాదసంఘటన ఆంధ్ర హైవేసుశాఖకు తీరని కళంకం; మాయని మచ్చ.

తక్షణము వారుపండుకు దక్షిణ తాంబూలమియర!

*** శివారెడ్డి ***

ఆంధ్ర ముఖ్యమంత్రి అడుగో వస్తున్నాడు
తప్పుకుంతవచ్చి తగులుకొండు
సిగ్గుసమంటండి నెల్లూరు జిల్లాకు
పేరువేండి దీర్ఘా దేరమొద్దు

ఇంతో అంతో హెల్ప్యుయోయుద్ధసమయంలో
చెయ్యిగలిగి మీరు సెయకపోతె
పారిపోతె పెద్ద నేరస్తులౌతారు
అతడు దేశద్రోహి అనలుదొంగ

అన్నదమ్ములార! అక్కచెల్లెలార!
తల్లులార! కన్న తండ్రులార!
మిత్రులార! రండి మీబుద్ధిపుట్టింది
మంత్రిగారికిండి మంచిధాన్య

శౌర్యధైర్యముల్లో, సాహిత్యరంగంలో,
చతుర రాజకీయ వితరణంలో
ఆదినుండిగూడ ఆంధ్ర సామ్రాజ్యంలో
ముందెపేరు దాన్ని మఱచిపోకు

కలిమిగలిగినోళ్లు కాంచానమివ్వండి
శక్తిలేనివాళ్లు రక్తమీండి
యువకులందరొచ్చి యుద్ధంలో చేరండి
తెప్పతడికలైన తరిమిరాండి

మనమె ముందుకొచ్చి మర్యాదగాయిస్తె
యుద్ధపండు మిగుల యుత్తమమ్ము,
చూస్తు పూరకుంటె దోస్తుంది నీకొంప
వచ్చి గవర్నమెంటు వదులుకోదు.

ఇండియాకు మనకు యిదివిపత్సమయమ్ము
మూలదాచుకోకు ముడుపుగట్టి
లోభిననము నిన్ను లోకాన్నిజంపుద్ది
తెంపుజెయర నీమము తెలుసుకోర!

ఆస్తిపాస్తిపోతె ఆర్జించుకోవచ్చు,
బ్రతుకుచెరుపుపోతె బాధలేదు,
రాదు తిరిగి స్వైరం రామరాజ్యముపోతె
దిక్కుమొక్కులేదు కుక్కచావు!

నీ దేశంకోసంగా
యే దేశంవారో తన్నునెదజల్లుంటె
సోదర! నీవునోడివి
యేడి నీతెంపు? యెందుకీలంఘత్వమ్.

లక్షాధికారినిక్షవు
సాక్షాత్తు కుబేరునకును సమవుద్దివి త
క్షణము వారుపండుకు
దక్షిణ తాంబూలమియర ధర్మముజెయరా!

మూలంపాతిపెడితె ముక్కిపోతది డబ్బు
యిరుగుపొరుగుకిస్తె యింకరాదు
అవసరానికీవు అప్పైన దయచేసి
అమిరోర డబ్బు హామినాది.

సినిమాలఖర్చు చిన్నంగ తగ్గించు
మట్టగించుకొన్న చుట్టబీడి
పొదుపుచేసి యుద్ధనిధికిచ్చి దేశాన్ని
వుద్ధరించు తప్పు వూరకుంటె.

పోతేంతమంది పూస్వాములున్నారు
లక్షలాదిగలరు లాభియర్లు
యింటికొక్కవెయ్యి యిచ్చేస్తె యేంపోద్ది
వక్కరోజువచ్చి ఆక్కవేస్తె.

ఒక్కదిక్కునోళ్లు బాధించిలాభంబ
సంపదిన్నవాళ్లె చెంపలేసి
లాజిజెయకపోతె మాటిస్రు మనసొప్పి
దమ్మిడీరు కాను దక్కనీరు.

పర్సునాకపోతె ప్రాణానికొస్తుంది
పెన్షనియ్యపోతె పెద్దబాధ
అన్నితెలుసునాకు అలింత్యప్రొల్లమ్ము
హైనలేకపోతె వినుబుగావు.

ఇదీలోకవృత్తం

(3.వ పేజీ కొరవ)

మనబలం పెరిగినకొద్దీ మరింత అధికంగా శాంతివాతావరణం వ్యాపిస్తుంది.

• • •

కాశ్మీర్ సమస్య చివరకేమవుతుంది? ఎవరికి తెలుసు? పిచ్చివానిచేతిలోరాయి ఎక్కడపడుతుంది అంటే ఎవరు చెప్పగలరు? అతిస్వష్టమైన, విశుద్ధమైన వస్తు స్వరూపాన్ని పిచ్చివానిచేతిరాయిగాచేసిందెవరు? మనిషిలోని మర్కటనైజం.

పాక్ వారు ఈసమస్యమీద ఒక పంతాన్నవలంబిస్తున్నారు. అదేమిటంటే బావుకు చెడితేగాని లంఘణానికి తేలదు. మనవారి గొడవే ఎటూగాకుండా వున్నది.

మన 'డిప్లొమసీ' పరాకాష్ఠ ఇందులో బయల్పడింది. బ్రహ్మాండమైన బలం సిమద్ద వుండి, ధర్మోపదేశంజేస్తే ఎదటివారు, లోకులు వింటారు. అదిలేనపుడు నీతివాక్యాలను పెద్దకాలక్షేపమ్గింది బలాన్ని సంపాదించే ప్రయత్నంచేయడం రాజనీతి. రాజ్యంయొక్క స్వధర్మం.

రెండవది, మాటలు తగ్గించి, క్రియాశీలగుణాన్ని అలవరచుకోవడం. అంతరంగికంగా చర్చించుకోవలసిన విషయాలపై బహిరంగంగా వాదోపవాదాలు జరపడం మానుకోవలెను.

మూడవది,ఎదటివారంతాపికమై ఒక్కమాటమీదవుండి, ఒక్కబాటమీదనడుస్తూ వుంటే, మనలోమనం భేదాభిప్రాయాలను వెల్లడిచేసుకుంటూపోవడం అంతంకావలెను. 'డెమొక్రసీ'లోగూడా బై-పార్టిజాన్(అనగా విరుద్ధపక్షాలు ఒక విషయంలో కలసి వర్తించే)విధానం వున్నది.

ఎదటివారు దురాక్రమణను మాని స్వస్థానాలకుచేరి, సంప్రతింపులకు వస్తే నరేసరి లేకుంటే రాజీ-గీజీ జాన్తానై అనే మాట గట్టిగా అన్నవాండ్లం, దానిమీద నిశ్చితరులతో సంతో సంప్రతింపులు ఎన్నిచేసినా బాగావుండేది.

కాని, ఒక్కొక్కమెట్టు మనం దిగుతూ వుంటే ఎదటివారు ఇంకొకత్రోవ క్రిందికి త్రోయవలెనని చూస్తున్నారు.

జరానకు ఈ సమస్యను తీసుకపోవడం మన ప్రథమ తప్పిదం. సరే జరిగిందేమో జరిగింది. అతర్వాత జనవాక్యసేకరణ కాశ్మీరులో దురాక్రమణ తొలగనిదే సాధ్యం కాదన్నాము. దురాక్రమణ శాశ్వతమైనదిగనక మిగిలిన భాగంలో మన రాజ్యాన్ని ప్రజాస్వామిక పద్ధతుల మీద సాగించాము. అందువలన మన చేతికందినభాగంలో మనం జనవాక్యాన్ని సేకరించేంత పనిచేసినామనిన్నీ, అధీగాక ప్రజాస్వామికంయొక్క ముఖమెరుగని ఎదటివారు 'ప్లెబిసైట్' పదాన్ని ఉచ్చరించడానికి అర్హులుకారనిన్నీ మనం లోకానికి వెల్లడించినాము.

కాని, నేడు మనకు సాయం అందించేవారు నాడు అటే ఎక్కువ అభిమానం చూపినగనక, జరాస సభలకామంతలిలో, రష్యా 'వీటో' మనలను రక్షించింది.

ఇక అంతట 'ప్లెబిసైట్' (జనవాక్యసేకరణ) ప్రస్తావన తీయగూడదన్నాము.

మన సాయవరులు మళ్ళీ సమస్యను లేవనెత్తేనరికి, ఎదటివారు ప్లెబిసైట్ ప్రస్తావన తీయనేకినారు. మొదట దానిని కాదన్నాము. గట్టిగా ఎగరగొట్టినాము. ఇప్పుడు మళ్ళీ, మత విషయకంగానూ, ఆర్థిక-రాజకీయ కారణాలతో జనవాక్యసేకరణకు అభ్యంతరం లేదంటున్నాము.

దీని భావమేమి తిరుమలేశా? ఒక అంతర్జాతీయ పర్యవేక్షణసంఘపు యాజమాన్యాన కాశ్మీరద్వయంలో, భారత-పాక్ సేనలను సంపూర్ణంగా తొలగించి, అక్కడి ప్రభుత్వాలస్థానే తాత్కాలికంగా తటస్థులపెత్తనాన్ని తెచ్చిపెట్టి, జనాన్ని అడగవలెనేమో! 'అయ్యలారా, అమ్మలారా! మీ రెవ్వరి రాజ్యమందు సుఖముండును? నిర్భయంగా చెప్పండి' అనవలెను. ఇందులో అనేకం ఐతేలు, గియితేలు!

మనం ఈవిధంగా ఎన్ని వ్యాఖ్యానాలు చేసినా, రావడంబరుపు మోసేవాడికెరుక. అందువలన రాజ్యభారాన్ని మోసే మన రాజనీతి ధురంధరులు వుపాయశాలురై, మెళకువతో వర్తించగలరని ఆశించెదము.

• • •

అమెరికా - బ్రిటిష్ ప్రభుత్వాలమధ్య ఏర్పడిన ఒక వైమనస్యం ఆదేశాల ముఖ్య తీర్పరివల్ల సమాప్తమైవుంటుంది. దానితో మనసమస్య ముడిపడివున్నది.

బ్రిటిష్ బాంబర్లకు స్కైబోల్టు అస్త్రముగా ఇస్తామని అమెరికన్లు ఇదివరకువాగ్దానంచేసి వుండిరి. తరువాత తమబడ్జెట్‌లో దానికి తావులేకపోయింది. బ్రిటిష్‌వారి పుట్టి నట్టేట మునిగినట్లయింది. కాని 'పొలారిస్ మిస్సైల్స్' గలజలాంతర్గాములఆధారాలిచ్చి అమెరికన్లుబ్రిటిష్‌వారినితృప్తిపరుస్తున్నారు. ఇది జరగకపోతే, తమ అస్త్రాలకోసమే ద్రవ్యం ఖర్చుపెట్టవలసినవారు మనకు ఎక్కువ సాయుధసాయం చేయలేకపోరు. ఇప్పుడాబెడద తీరిందనుకుంటున్నారు. ఐతే 1970 లో మొదటి, 'పొలారిస్‌మిస్సైల్స్' జలాంతర్గామి బ్రిటిష్‌వారికి లభ్యమవుతుంది.

మల్లె : మందార

(3వ పేజీ కొరవ)

పాల్గొనిరి, మున్షీగారి సభినందించిరి. మొదటినుండియు, స్థాపకులు-మున్షీదంపతులతో వుత్సాహముతో నున్నవారిలో ప్రముఖులు సర్వశ్రీ జవాహర్లాల్ నెహ్రూ, రాజేంద్రప్రసాదు, రాజగోపాలాచారి, ఎం. సి. చాగ్లా (బ్రిటనులో మనదేశపు హైకమిషనరు). ఇంక నను భవను వ్యాప్తి చెందుచునేయున్నది.

అధ్యక్షులు సమావేశమున భవనోద్దేశ్యములను, స్థాపకులగు మున్షీగారి పట్టుదలను,కృషిని ప్రశంసించినపుడు భారతదేశమంతయు కరతాళధ్వనులు గావించినట్టుండెను. భారతీయవిద్యాభవను కేవల మొక రాష్ట్రమునకై యుద్దేశించబడినదిగాక, సర్వమానవజాతికి దానిపాత్ర అరాంఫించినవారు భావికి అత్యాకర్షణీయముగ నుండగలదని వాక్కిచ్చెప్పగలరు. భవను ఋంకా సూతనదారులను త్రొక్కుతూ, వాఙ్మయ వికాసమునకు పూనుకొనును - నిక్కము.

యోగ లనేకులు, మహనీయు లనేకులు గ్రంథకర్త లనేకులు సాధనలను, మార్గములను ఎన్నిటినో చూపియుందురు విశ్వమానవకోటి అభివృద్ధికై. సార్వజనిక, సముదాయక సాధనమార్గము లెన్నియుండినను ప్రపంచ వ్యాకులములో పాల్గొని సాధించవలసియున్నది, ప్రతివ్యక్తియు. ఆ ప్రపంచ వ్యాకులము పూర్ణసాధనయందు ప్రతివ్యక్తియు పాల్గొననిదే సాధన సౌఖ్యము వీరికినీ లభించదు. కాని ఆసాధనయందు ప్రతివ్యక్తియు "అహం"ను మరువవలసియున్నది.

ఈ సాధనలో మూడవ సూత్రము, గమనింపదగినది. "అహం" మీదు మిక్కిలి పిరికితనము, ద్వేషము ఆవాతావరణమున నుండరాదు.

గోవా విజయము

ప్రజాస్వామ్య సూత్రము లెక్కచేసు ప్రవేశింపనీయక క్రూరముగ రాజ్యము చేయుచుండి మన ప్రభుత్వసైనికులచే లాగుకొనబడిన గోవా ప్రదేశము ఇప్పుడే



కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి రావల్పిండిలో పాకిస్థానుతో చర్చలు జరుపుతున్న భారత ప్రతినిధివర్గానికి నాయకులు సర్దార్ స్వరణ్ సింగ్.

ఒకసంవత్సరమును వైభవముగ ముగించి కీర్తిని సంపాదించుకొనినది.

బ్రిటిషువారుమనస్వరాజ్యసంపాదనానంతరము మనలనువదలక, వదలక బ్రిటను చేరునపుడు, "అయినదా, అప్పుడే, భారతీయులే మనలను బ్రతిమాలుకొని మరల పిలుచుకొని వెళ్లెదరు త్వరలో" అని యుప్పొంగిన బ్రిటిషుప్రజలు కొందరుండిరి 15 సంవత్సరముల్కక్రితము. అలాగుననే "మనలను గోవా వారే పిలుచుకోపోతారు మరల; లేకపోతే మన బ్రిటిషు అమెరికను సోదరులు మనలను మరల (గోవా ముఖ్యపట్టణము)న రాజ్యంలో స్థాపింపచేస్తారు అని పగటికలలలో ఉప్పొంగియుండిన పోర్చుగీసు జనావళియునుండెను. గడచిన సంవత్సరము ఈ రోజులలో. వారేరి, ఆ వీరులు నేడు స్పెయినులోగాని, పంతముసగాని? గోవా ప్రదేశప్రజలందరు గడచిన వారము గోవా స్వాతంత్ర్యమును వైభవముగ జరిపిరి.

సహాయ నిరాకరణోద్యమమును, బొంబయి సముద్రతీరమునుండి గాంధి మహాత్ముడు స్థాపించి, లోకమాన్యతిలకు నినాదమును "స్వరాజ్యము మా జన్మహక్కు" అని 1920 సం॥ ఆగస్టు 1 లోకమాన్యుని నిర్యాణ దినమున ఉద్ఘోషించినపుడు అహింసఏమిటి?స్వరాజ్యమునుసంపాదించగలగడమేమిటి?అని ఎందరో ఇంగ్లీషువారు మనవారు వేళాకోళంచేసిరి! ఆ వేళాకోళం చేసినవారేరి నేడు? మనకు స్వరాజ్యం లభించింది. గోవారాష్ట్రం మనదైనది. నాడు 1920 ఆగస్టు ఆరంభమున? మరల డిసెంబరు 21, 1961న మన గాంధి మహాత్ముని, ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ నినాదములను వినినవారు నేడు సంతసించుట ఏమాత్రమునూ అసహజముగాదేశమంతా ఐక్యమైనది. దిక్కుమాలిన ఉద్దేశ్యములతో మనదేశముపై యుద్ధమునకీపడం పూనుకొనిన చైనాదేశమును భారతదేశమంతయు నేడు ఎదుర్కొనుచున్నది.

దేశమునంతటివలెనే, గోవారాజ్యమున మరల, దుర్బీకాలన యనంతరము, ప్రజాస్వామిక రాజ్యమేర్పడినది. పునాదులు కల్పింపబడినది. నూతనముగ రెండు కళాశాలలు స్థాపింపబడినవి.పంచాయితీలేర్పడుచున్నవి. ప్రతివానికిని హక్కుగలిగినది. ఇటీవలనే పంచాయతీ ఎన్నికలలో జనసామాన్యము తన హక్కును చలాయించెను. త్వరలో నగరములలో మునిసిపాలిటీలకు ఎన్నికలును జరుగును.

ఈ సంవత్సరమున అభివృద్ధి తృప్తికరముగనే జరిగినది. ప్రజాపాలనా విధానము బాగుగ మూడు సంవత్సరాల కాలములోపుగస్థాపితమగును.ఇండో-చైనా యుద్ధము నడచుకాలది మన సుపాలనా విధానము, మన దినదినాభివృద్ధి మనకూ గతరదేశీయులకు ఇంకను స్పష్టముగ బోధపడగలదు. దేశమింకను సత్వరముగ అభివృద్ధి చెందుచుండగలదు.

క్యూబాలో రాజీపడినవారు కాంగోలో చెలరేగడం హాస్యాస్పదం! తప్పెవరిదో తెలియనివారు తీర్పరులా?

కాంగోలో మళ్లీ రేగింది. అమెరికా మిలిటరీ అధికారబృందం అక్కడి కేంద్ర ప్రభుత్వపు అవసరాలు తెలుసుకోడానికి ఎవరి అనుమతితో వెళ్ళింది? ఐరాస కార్యదర్శి వీరిని బొట్టు-కాటుక పెట్టి పిల్చాడా? భద్రతామండలిలో దీని అంతు తేల్చుకుంటాం అని రష్యన్లన్నారు.

అంతకుమునుపే, కటాంగా 'చక్రవర్తి' షోంబే అమెరికా వ్యాపారవాణిజ్య కార్యాలయంమీద ధ్వజమెత్తిండాడు. అంతకు ఒక రోజు క్రితమే, అంతరంగికంగా, బెల్జియం-బ్రిటన్-అమెరికాలు కలిసి షోంబే ను ఒప్పించి, రాగిగనుల రాయల్టీమొత్తంలో కొంత భాగాన్ని కేంద్రానికి ఇప్పించేటట్లు చేదామని అంగీకరించారు. కాని, తరువాత జరిగిన 'దాడి'వలన అమెరికా షోంబేపట్ల క్రోధపూర్ణమై వుంటుంది.

ఐతే, కేంద్రప్రభుత్వాన్ని బలపరచి, కటాంగా 'చక్రవర్తి'ని దారికితెచ్చేపని అమెరికా చేస్తూవుంటే, రష్యాకు బాధ యెందుకు అంటారా?

ఆ కేంద్రంలో వుండేవారు తమవారు కారు. తమవారైన గిజెంగా అతడితో ప్రథమంలో కలిసినవర్ని, పిదప పతాకయెత్తి క్రిందపడిపోయెను.

అందువలన, అదొల్లాక్రిందకు అమెరికా మిలిటరీసాయంతో కాంగో అంతా రావడం అంటే, అసలు అమెరికా పలుకుబడిలోకి రావడ మేగనుక దానిని అడ్డగించవలెనని రష్యా పట్టుదల.

రష్యా వివేకంగా ప్రవర్తించదలచితే ఒకపని చేయవచ్చును. కాంగో పర్యటనకై వెళ్ళవలసిన వివరాలన్ని పూర్తిగా చెప్పింది, తన దళాలనుకూడా అమెరికా దళాలతోకూడిపంపి, పిక కాంగోరాజ్యస్థాపన చేయించవలెను.

లేకుంటే మళ్ళీ యుద్ధరిమ్యాల్లో కాంట్ బాయి ఇరుకున పడిపోతాడు. ఆ పెద్ద బిడ్డరి వైఖరులు ఇదివరకే ఇద్దరిని పొట్టన పెట్టుకున్నవి. లుముంబా, హమర్షెల్డ్ గారలను కలియకుండా చేసిందెవరు, వీరే గదా? ఆ షోంబేయేగదా వారి హత్యలకు కారణమైనది?

ఇదీ లోకవృత్తం

★★ లోకసంచారి ★★

అందువలన ఆ పెద్దలకర్తవ్యం ఈసారి శాంతిద్వారా వ్యవహరించి మొదట షోంబేను అణగద్రొక్కవలెను.

క్యూబాలో రాజీపడినవారు కాంగోలో చెలరేగడం హాస్యాస్పదం.

అనేక కీలకయుద్ధక్షేత్రాల కాంగోనుండే ఆరంభమై, లావోస్‌లో ప్రవేశించి, దల్లారి, బెర్లిన్‌లలో అప్పుడప్పుడు రవ్వలురాల్చి, కడకు క్యూబాలో మారణహోమందాకా పరిస్థితివచ్చింది. అది దైవికంగా తప్పింది.

చైనా-ఇండియా యుద్ధంవచ్చింది. కాని, అందులో పెద్దలిద్దరు వివేకం చూపినారు.

అట్లే, కాంగోలో పరిష్కారం చేసుకోవడం మంచిది.

• • •

పంచపాండవులంటే ఎందరు? మంచంకోళ్ళవలె మూడుగదా అని రెండు వేళ్ళు చూపించి ఒకటిచేసి దానిని తుడిచివేశాడట ఒక ప్రాజ్ఞుడు!

కొలంబోలోని అగ్రరీకత అబ్బావున్నది. తప్పెవరిదో స్పష్టంగా తెలియబోనివారు తీర్పరులా? నాజర్ (ఈజిప్టు అధినేత) ఒక్కడు తప్పెవరిదో గ్రహించి పలికినాడు గాని మిగిలినవారి సహవాసదోషాన, కడకు ఏదోఒక అవ్యక్తసాకంతటయ్యారైనది.

ఐతే ఈ చౌళ్యానికి వీరెందుకు పూనుకున్నారు? ఒకటి: ఆఫ్రోఏషియాలోని ఒక స్వతంత్రదేశపు ప్రతిష్ఠ. రెండు: భయం.

తాముచూస్తూవుండగా ఆ రాజ్యాలు కొట్టాడుకపోతూవుంటే తమ ప్రతిష్ఠ ఏమున్నది? తమందులో శాంతిస్థాపనకై ప్రవేశించకపోతే నల్గురిలో నగుబాటు కాదా?

కాని, మందిబలంగల మహిల్యాన్ని ఎదిరించి, చివేనా దోషం అనే గుండెలులేవు. వారిస్థానంలోవుంటే మనమేంచేస్తామో?

మెత్తాన ప్రపంచంలో మునుపటికీ, ఇప్పటికీ తేడా తెలిసింది. యుద్ధంకూడదు అనే జాగ్రత కలిగింది. దీనివలన లోకానికి ఉపకారమే ఒలుగుతుంది.

—కొరవ 2 వ పేజీలో



క్రిస్‌మస్ పండుగనాడు పిల్లలందరు ఒకరికి తెలియకుండా ఒకరు తమ తల్లి దండ్రులకు ఏదో ఒక బహుమతిని క్రిస్‌మస్ కానుకలతోపెట్టి యివ్వడం సాంప్రదాయం. సన్నిహితులకు, పిల్లలు తాము తెచ్చిన వస్తువులను ఇనుకి పెట్టెలోని బహూకరించుటకు కేరిపుంచడం పైచిత్రంలో చూడవచ్చు.

పాతికేండ్లు నిండిన భారతీయ విద్యాభవన్

గోవా ప్రథమ విముక్తి దినోత్సవం

మన అధ్యక్షులు, డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణనుగారు, మహారాష్ట్ర ముఖ్యనగరమగు బొంబయికి మొదటిమారు ఇంతకాలానికి - సంవత్సర ఆఖరు సప్తాహారేయని నగరవాసులు గొణుగుకొనుచుండినా అధ్యక్షులు దేశానికంతటికీ ఉపయుక్తములగు ఉత్తేజకరములగు పాటలు

మల్లె : మందార

★

శ్రీ భైరవరసు హనుమంత రావు

చెప్పి ప్రజలనందఱను కొలకాలమువరకూ ఆనందసాగరమున ఈదుకొనేటట్లు ప్రోసి వెళ్ళినారు.

సమావేశావరణమున, గ్రెంజ్ స్టేడియమున డాక్టరు రాధాకృష్ణనుగారి కిటూ, అటూ కూర్చున్నవారు, చక్రవర్తి రాజగోపాలాచారిగారు, కన్నయలాల్ మున్షిగారు (భారతీయ విద్యాభవనముఅధ్యక్షులూ), మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మీపండిత్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి-ఎస్.ఎం.కన్నమ్వారూ, విద్యాధికులనేకులూ సందర్భము: భారతీయ విద్యాభవనము యొక్క 25 సంవత్సరముల స్థాపన ఉత్సవములలో మొదటిరోజు. అధ్యక్షులు, ముఖ్యపేటికలు, సమావేశప్రదేశము, నాటి కీతోష్ణస్థితులు, ప్రముఖుల సందేశములు,- ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ, డాక్టరు రాజేంద్రప్రసాద్-హాజరైన సమూహము అన్నియు నాటివైభవమునకు తోడ్పడినవి.

భారతీయవిద్య అంటే ఏమిటి అని నిరూపించుటకు మిక్కిలి ఉచితజ్ఞులు అధ్యక్షులే. అది మూడు సూత్రములతో కూడియుండునన్నారు, డాక్టరు రాధాకృష్ణనుగారు. 1. అభయ్-భయములేమి; 2. అసంగ్-కూడియుండకుండుట; 3. అహింస- ఇవి విద్యాభవనముయొక్క సూత్రములు.

భవనస్థాపన సమయమున-25 సంవత్సరముల్రితము పత్రికలలో ప్రకటింపబడిన ప్రకారము సంస్థ ఉండునాయని అప్పుడు కొంత సందేహించినవారిలో నేటి భారత మంత్రులలో అప్పుడునూ నాయకులుగనుండినవారు సర్వశ్రీ మొరార్జీ దేశాయియూ, ఎస్. కె. పాటీల్. కాని ఈ డిసెంబరునెల ఉత్సవములలో సిల్వర్ జూబిలి నెల – పిరిదపురుసూ ఆనందముగ

—కొరవ 2 వ పేజీలో



ఇతర జిల్లాలు

* విజయవాడ కళాశాల రజతోత్సవం
* గవర్నరు, ముఖ్యమంత్రి సంచారం
* గుంటూరు డ్రెయినేజి శంకుస్థాపన
* ఆంధ్ర ప్రాజెక్టులు:అలగేశన్ పరిశీలన

విజయవాడ కళాశాల రజతోత్సవం

స్వర్గీయ డాక్టర్ సి. ఆర్. రెడ్డి ఆరో త్రించినట్లు వైజ్ఞానికంగా సహాయపడారి యైన విజయవాడలో ఒక ఉపాసినిగా వెలసిన ఎస్. ఆర్. ఆర్., సి. వి. ఆర్. కళాశాల రజతోత్సవాలు 23 తేది ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిచే ప్రారంభింపబడి, కన్నుల పండుగగా జరిగాయి. మంత్రులు శ్రీ శివరామప్రసాద్, శ్రీ యం. ఆర్. అప్పారావు, శ్రీ మతి సరోజిని, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారలు ఈ మహోత్సవాలలో పాల్గొన్నారు.

ఉయ్యూరు జమీందారు శ్రీ రాజా మేకా రంగయ్యప్పారావుకు తన పేరు చిరస్థాయిగా వుండునట్లు ఒక విద్యాసంస్థను నెలకొల్పాలని కల్గిన సంకల్పం; వారికుమారుడు, సాహిత్య కళాప్రియుడు శ్రీ వెంకటాద్రి అప్పారావుగారిచే ఈ కళాశాలగా కార్యరూపం పొందినది. 1937 లో ఇంటర్మీడియట్‌తో 60 మంది విద్యార్థులతో ప్రారంభింపబడి, ఉయ్యూరు జమీందార్ల పోషణలో వుండిన ఈ కళాశాల; 1946 లో విజయవాడ వదాన్యులు శ్రీ దుంపూరు వెంకటరెడ్డిగారి వదాన్యతకు పాత్రమై, కళాశాలకు వారిపేరు గూడా చేర్చబడి; బి. ఏ., బి. ఎస్‌సి., బి. కాం. తరగతులు ప్రారంభింపబడి, 1600లమంది విద్యార్థులకు పెరిగి, 1958లో ప్రభుత్వపు స్వాధీనమైన సంస్థయింది. శ్రీ సి. ఆర్. రెడ్డిగారి అమృతహస్తంతో సూత్ర ధవనవనతి కల్గించుకున్న సంస్థయింది. కవి సామ్రాట్టు విశ్వనాథ సత్యనారాయణలోటి దిగ్గంతులను అధ్యాపకులుగా కల్గిన సంస్థ యిది. అందువల్లనే దీనికంటే ఎన్నో సంవత్సరాలముందు స్థాపింపబడిన కళాశాల లనేకం ఆంధ్రదేశంలోవున్నా, దీనికి ఒక ప్రత్యేకస్థానం లభించింది. బహుశా అది విజయవాడ నగర ప్రాముఖ్యతను బట్టి గూడా కావచ్చు.

ఈ రజతోత్సవాలను ప్రారంభిస్తూ, ముఖ్యమంత్రి, ఈకళాశాలనుగూర్చిఅయినా కాకపోయినా, కొన్ని నిశిత విమర్శలు

—తరువాత 11 వ పేజీలో

కీర్తిశేషులు


శ్రీ నన్నపనేని వెంకటసుబ్బయ్య

రైతోద్యమ నాయకుడు, రంగాగారి ముఖ్య అనుచరుడు, అందరి ప్రేమాభిమానాలకు పాత్రుడైన శ్రీ నన్నపనేని వెంకటసుబ్బయ్య హృద్రోగంతో 8 తేది గుంటూరులో హఠాత్తుగా మరణించారు. వయస్సు 55 ప్రాంతంలో వుంటుంది. ఇంతలోనే ఈ అకాల మరణం. శ్రీ వెంకటసుబ్బయ్య ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక. వారి కుటుంబానికి మా సానుభూతి.

కాటూరు వెంకటేశ్వరరావు

సుప్రసిద్ధ తెనుగుకవి శ్రీ కాటూరు వెంకటేశ్వరరావుగారు కొంత కాలముగా అస్వస్థులుగావుంటూ 25 తేది గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో దివంగతులైనారు. వారివయస్సు 67 సంవత్సరాలు. శ్రీ వెంకటేశ్వరరావు స్వంతంగా గుడిగంటలు, పౌలస్త్య హృదయం,ముష్యగోపాల మున్నగు కావ్యాలువ్రాశారు. శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారితో కలసి సౌందరనందము, తొలకరి రచించారు. శ్రీ వెంకటేశ్వరరావుగారి కి వేదనా ఓ, వేర

—తరువాత 11 వ పేజీలో



లడక్‌లో చైనా ఆక్రమణ: చిత్రంలోని గుర్తుల వివరణ:(1) అడ్డగీతలుగల మొదటిగుర్తు: 1962 సెప్టెంబరు 7 తేదికి ముందు చైనా అక్రమంగా ఆక్రమించిన మన భూభాగం. (2) చుక్కలుగల రెండవగుర్తు : 1959 సెప్టెంబరు 7 తేది నాటి ఆక్రమణ హద్దు, (3) ఏటవాలు గీతలుగల మూడవగుర్తు: అక్టోబరు 20 తేది పెద్దపెట్టున దాడి జరిపి చైనా క్రొత్తగా ఆక్రమించుకున్న మన భూభాగం. (4) వంకర చుక్కల నాల్గవగుర్తు: చైనాచెప్తున్న 1959 సెప్టెంబరు స్వాధీనరేఖ. ఇంత వరకు తమదని చైనా 1960 మ్యాపులలోనే గుర్తించింది. కాని అంతాగాన్ని దురాక్రమించింది మాత్రం మొన్ననే.

మనంజేసిన హిమాలయ పొరపాటు

లాలూచిపడ్డ బెంగాలు కమ్యూనిస్టులు

గతవారంలో పేర్కొనబడిన వ్యాస భాగంలో వివరించిన ప్రత్యేక అనుకూల ములను బట్టి లడక్ సేనతో మిసుకుపోయిన ఉండిన మన జవానులపైకి విరుగబడిన చీనాసేనలు ఒక్క లడక్ ప్రాంతంలోనే 800 మైళ్ల పొడవున కొండలలో రస్తాలను వేసుకొనియుండిరి. మనదేశపు విద్రోహులను తమకొలువులో ఉంచుకొనిరి; బెంగాలురాష్ట్రమందలి కమ్యూనిస్టుపార్టీని పూర్తిగా లొంగగొట్టుకొని ప్రథమంలో ఆక్రమించదలచుకొన్నది బెంగాలే కాబట్టి అచ్చటి ప్రజల్లో ముఖ్యంగా కమ్యూనిస్టు చేతుల్లోవున్న కార్మికులలో అనుకూల వైఖరిని ఏర్పరచుకొనిరి. అవసరమేర్పడి నపుడు ఫ్యాక్టరీలను, రైల్వే రాకపోకలను స్తంభింప నాలోచనలు చేసుకొనిరి. అంతే కాదు బెంగాలురాష్ట్ర కమ్యూనిస్టు నాయకుడు, బెంగాలు శాసనసభ్యుడు, భారతీయ కమ్యూనిస్టుపార్టీ అధిష్టాన వర్గ సభ్యుడు అయిన జ్యోతిబాసుద్వారా భారత కమ్యూనిస్టుపార్టీని స్వాధీనపరచుకొనే ప్రయత్నాన్ని కొంతవరకు విజయవంతముగానే నెరవేర్చుకొనిరి.

చీనా గూఢచారులు అరవము, మలయాళం, హిందీ మొదలగుభాషలను నేర్చుకొని కోస్తా తెలుగుదేశంలో మలయాళీలు మేళవించినట్లు నరిహద్దు రాష్ట్రాలలో బంకులు, హోటళ్లు, బట్టలు ఉతుకు లాండ్రీలు నామకార్థముగా పెట్టుకొని ఇదంతయు చేతికి వ్యగానే పండుగ అను కొనుచు, అధికార వర్గపు ప్రాకులాటలో కీలుబొమ్మలను పెంచుకొనుచు, క్రొత్త పెండ్లికొడుకులవలె కార్లలో ఎక్కినకార్లను దింపకుండ పేరోలగంలో ప్రొద్దులుపుచ్చుచుండు పోలీసుల కండ్లలో మెత్తని దుమ్మును కొట్టుచుండిరి.

చీనా తిరోగమనం

హైదీభయంగ నడిగాలికి మన ఉత్తర సరిహద్దుపై విరుచుకొనిపడ్డ దురాక్రమణ 21-12-62 తేదితో అడివాన వెలిసినట్లు ఆగిపోయినది. ఆగుటకు కారణము మన శాసనసభ్యుల ఉపన్యాసాలు కావని ఇప్పుడైనా నమ్మవచ్చు. యుద్ధ విరమణను మన శత్రువులే నిశ్చయించుకొని, మొదట రాత్రికిరమ్మని పెడదారి, మనంగట్టిగా నిలువద్రొక్కుకొని దీక్షతో రావడానికి ఆయత్త మను చూపుచుండినందున, తామే తిరోగమించ నిశ్చయించామని, ఖైదీలనుకూడ వదలిపెడతామని, రాకీకి ఇప్పటికైనా సంసిద్ధులమని ప్రకటించినారు. అదే విధముగా ఆక్రమించిన అయుష్షవర్లను సైనిక శిబిరాలను ఒకటొకటిగా గత నెలరోజుల లోగా వదలుకొనుచు హానిలోకి మన సివిలు ఉద్యోగులను ప్రవేశింపనిమ్మని చెప్పకపోవడం ఆశ్చర్యాన్ని సంశయాన్ని కలిగింపకమానదు. ఇంత ఉధృతముగా వేలకొలది సైనికులనైనా చంపుకొని మన పైకి త్రోసుకొనివచ్చిన శత్రువులు గెలిచిన భూభాగాన్ని ఇంత ఉదారంగావదలి పెట్టి పోవుటకు ఏమికారణము?

ట్రాజనుగుఱ్ఱం

నిర్నిమిత్తంగా చీనాచేసిన చెలిమిని నమ్మదగినదా కాదా అన్న సంశయము పై తర్జనభర్జనలు దేశంలో జరుగుతున్నాయి. 3 వేల సంవత్సరాల క్రిందట గ్రీసుకు ట్రాయికి జరిగిన నౌకాయుద్ధాలలో ట్రాయి సేనలు గ్రీసు ముఖ్యనగరాన్ని ముట్టడించి చాలరోజులవరకు శత్రువు లొంగిపోతా డని ఆశపడి విఫల మనోరథులై యుక్తిని పన్నినారు. ఒక పెద్ద కొయ్యగుఱ్ఱాన్ని చూచి అందులో వలుగురైదుగురిని మూసి మూత కనుపడకుండునట్లు చక్కగాబిగించి సముద్రతీరంలో వదలిపెట్టి తెరచాపల నెత్తి పయనమై పోయినారు. ముట్టడివల్ల తిండికి లేక శల్యావశిష్టులైన గ్రీకులు అపరిమితానంద భరితులై గుఱ్ఱాన్ని కోట

—తరువాత 11 వ పేజీలో

నమ్మరాని నవ చైనా

-2-

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య

**** శుభాకాంక్షలు ****

రుచి! శుచి!! మా ప్రత్యేకత!!

శ్రీ లక్ష్మీ భవన్

ట్రంకురోడ్డు—నెల్లూరు


1-1-1963 తేది

ప్రథమ వార్షికోత్సవ సందర్భమున

మా అభిమానులకు

మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

యస్. సుబ్బారెడ్డి - ప్రొప్రయిటరు.



★ కనుపూరులో ఎంౘ్రడిన్ చావు
★ కుటుంబనియంత్రణ వారోత్సవం ఏటా వరిగొండలోనేనా?
★ పోలీస్‌రాక అవసరాన్ని కల్గించుకున్న కనిగిరి సమితి సమావేశం
★ సూళ్లూరుపేట ఎరువుల విచారణ

కనుపూరు ఎంౘ్రడిన్ చావు

కనుపూరు, 50 ఏండ్ల వైశ్యకులస్త్రీరాలు, అనుమాలశెట్టి రమణమ్మ ఎంౘ్రడిన్ పుచ్చుకొని ప్రాణాలుతీసుకున్నదట.

బయటకు తెలియకుండాపోయిననూ, జిల్లాలో ఎంౘ్రడిన్ చావులు అసంఖ్యాకంగా వుంటున్నవి. తాత్కాలికోద్రేకంతో జీవితంమీద రోసిన దుర్బలమనస్కులపాలిటి వరప్రసాదంగావున్నట్లున్నది-ఈఎంౘ్రడిను. దీనినుండి జనన్షం లేకుండాచేసేమార్గం లేదా?

వరిగొండ ఉత్సవం

ప్రాథమిక ఆరోగ్యకేంద్ర ఆవరణంలో డాక్టరు వెంకటనారాయణగారి అధ్యక్షమున, సమితి అధ్యక్షులు శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డిగారి అధ్యక్షతన, 18 తేది సాయంకాలం, కుటుంబ నియంత్రణ వారోత్సవం జరిగింది. జిల్లా పౌరసంబంధాధికారి శ్రీ యం. రామరెడ్డి, మిడిలిస్కూలు హెడ్మాస్టరు శ్రీ సి. జి. కృష్ణారావు, పంటపాళెం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సి. వి. శేషారెడ్డిగారలు పరిమిత కుటుంబావసరాన్నిగూర్చి ప్రసంగించారు.

తోటపల్లిగూడూరు బి. డి. ఓ. శ్రీ దత్తగిరి, యస్. ఇ. ఓ. శ్రీ హనుమంతరావు ప్రభృతులు ఈ పుత్సవానికి దక్కని ఏర్పాట్లుచేశారు.

ఈ కుటుంబనియంత్రణ వారోత్సవం ప్రతిసంవత్సరం ఒక్క వరిగొండలోనే జరుగుతున్నది. ఈ ఉద్యమం, ఈ సందేశం ప్రతిగ్రామానికి, ప్రతికుటుంబానికి చేరవలసినది. కాని ఒక్కగ్రామంలోనే జరగడం వల్ల ఈ ఉద్యమలక్ష్యమే నెరవేరకుండా పోతున్నది. ఈ ఉత్సవం సంవత్సరానికొకసారి, ఒకేగ్రామంలోగాకుండా, సంవత్సరమయ్యేవరకు సమితిలోని ప్రతిగ్రామములో జరగడం అవసరం. ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని ప్రారంభించి, అది సమితు లకుప్రాకి యిన్నిసంవత్సరాలయినా ఈనాటికి గ్రామాలలో, ముఖ్యంగా విద్యావిజ్ఞానాలులేని ప్రజలలో, ఈవిషయంలో కించిత్‌గూడా చైతన్యం రాలేదంటే, అది ప్రచారలోపం, కృషిలోపమేగాని అన్యం గాదు. గ్రామాలకు, అందులో కుటుంబ నియంత్రణం అవసరమైన పాటకజన కుటుంబాలకు ఈ ఉద్యమం చేరలేకుంటే, దానిమీదచేసే వ్యయమంతా శుద్ధదండుగే!

కనిగిరి సమితి

జనరల్‌బాడీ సమావేశం 21 తేది గందరగోళంగా జరిగింది. కమ్యూనిస్టు సభ్యులు అనభ్యంగా ప్రవర్తించడం, సమితి అధ్యక్షుడు పోలీసును పిలిపించడం, కొందరుసభ్యులు వాకౌటుచేయడం జరిగింది. కొన్నితీర్మానాలు ఆమోదింపబడినా, సభ విచారాంతంగానే ముగిసింది. కడకు పోలీసుల ప్రమేయంలేకుండానే పరిస్థితి చక్కబడింది. —ఎ. వి.

• • •

శేర్ పక్షకంక్రింద వచ్చిన పాలపాడి, పరిసత్తునిర్దేశించిన 24 పాఠశాలలందు, సమితి అధ్వర్యాన పంపకమైనది. ఈసంపకానికి ప్రతిపాఠశాలకు ఒకకమిటీ ఏర్పాటు చేయబడి, పరికరములు, చక్కెర వగైరాలకు కావలసినధనం సేకరించబడి కమిటీలకు స్వాధీనంచేయబడింది. ఈవిధంగా రూ 1200 లు చేకూరింది. ఈ పథకానికి సహాయపడిన దాతలందరికి బి. డి. ఓ. శ్రీ జి. నాగేశ్వరరావుగారు ధన్యవాదములు చెప్పినారు.

—తరువాత 10 వ పేజీలో

దేశరక్షణకు ముడుపులు

ముఖ్యమంత్రిరాకతో జిల్లావ్యాప్తంగా నిధిసేకరణలో నవచైతన్యం

కనిగిరి సమితి

బి. డి. ఓ. ప్రత్యేకకృషి ఫలితంగా సమితి ఉపాధ్యాయవర్గం రూ. 1703, వైద్యబృందం రూ. 91, విస్తరణాధికారులు, ఇతరసిబ్బంది రు. 206 మొత్తం రు. 2000 లు రక్షణనిధికి చేకూరింది. వాగుపల్లె ఉపాధ్యాయుడు శ్రీ మేడం మాలకొండారెడ్డి, పేరంగూడుపల్లె టీచరు శ్రీ అపుల వెంకటరెడ్డి రూ. 116 ల వంతున, కంచెర్లవారిపాళెం టీచరు శ్రీ జి.మాచెర్లయ్య రూ. 58 లు యిచ్చినందుకు వారిని బి. డి. ఓ. ప్రత్యేకంగా అభినందించారు.

• • •

కనిగిరి గవర్నమెంటు ట్రెయినింగ్ స్కూలు విద్యార్థిని కుమారి యం. సీతారామమ్మ తన ఉంగరాన్ని దేశరక్షణ నిధికిచ్చింది.

పొదిలి సమితి

పొదిలి సమితి 15 వేలు వసూలుచేయ నిర్ణయించుకొని యిప్పటికి 2 వేల రూపాయలు సమర్పించారు. ప్రతినెల రు. 160 ల వంతున ఆరునెలలవరకు యిచ్చుటకు నిర్ణయించుకున్నారు.

• • •

పొదిలె వాస్తవ్యురాలు శ్రీమతి కొండపీటి వెంకటసుబ్బమ్మ మాతృదేశ సంరక్షణకు తన రెండుసవర్ల బంగారుగాజును హృదయపూర్వకంగా యిచ్చి, తన దేశభక్తిని ప్రకటించుకున్నది.

దర్శిసమితి

దర్శి పంచాయతీసమితి జాతీయ రక్షణ కమిటీ ప్రథమ సమావేశము ఈ నెల 20 తేదిన జరిగినది. సమితి అధ్యక్షులు శ్రీ రావిపాటి మహానంద, కందుకూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు చైనాదుర్మార్గమును నిరసిస్తూ రక్షణనిధికి విరివిగా విరాళాలివ్వాలని విజ్ఞప్తిచేసారు.

సమావేశంలో ఈ క్రింది విరాళాలు సేకరించబడినాయి.



16 తేది కావలిలో తనకు బహుకరించబడిన హారాన్ని రక్షణనిధికి వేలం వేస్తున్న కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్. ఈ దండ రూ 126 లకు అమ్ముడుపోయింది. వేదికమీద గాంధీ టోపీతో ఆసీనులైవున్న వ్యక్తి పరిషత్తు ఛైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి.

దర్శి పంచాయతీ సమితి మెంబర్లు రూ. 183; సమితిఆఫీసు సిబ్బంది 150; రావిపాటి మహానంద 116; పి. కె. ధర్మారావు 116; ఎమ్. నాగిరెడ్డి 116; జి. బంకిరెడ్డి 116; ఎస్. వి. సుబ్బయ్యగుప్త 116; కె. వెంకటేశ్వర్లు 116; నారపుశెట్టి పిచ్చయ్య 50; ఎమ్. సుబ్రహ్మణ్యం 58; బజారి కోటిరెడ్డి 58; కనకం వెంకయ్య 116; పి. సత్యనారాయణ 116; కె. గురునాథం 58; ఎం. పెద్దక్క 58; మేడా పేరయ్య అండ్ బ్రదర్స్ 50; ఎస్. వి. సుబ్బయ్య అండ్ బ్రదర్స్ 58; ఎస్. సోమిరెడ్డి 20; ఎం. సింహాచలము 5; మునగా అదిశేషాచలమయ్య అండ్ బ్రదర్సు 50; చందలూరు వెంకటరమణయ్య 20; షేకు దూపాటి తస్నూరిసాహెబ్ 7; ఎం. కొండయ్య 58; డి. దస్తగిరి 60; శేషం రామయ్య 5; ఎస్. చినఅంకయ్య ఒక ఉంగరము; కె. రామిరెడ్డి ఒకఉంగరము; ఏజా.గాలెయ్య ఒక ఉంగరము.

సభానంతరము రిటైర్డ్ సివిజనలు ఆఫీసరుగారికివేసిన పూలమాలవేలంవేయగా శ్రీ కురిచేటు వెంకటేశ్వర్లు రూ. 200/- లకు కొన్నారు.


> **పన్నీరుపువ్వ పదిరూపాయలు!**
>
> కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ 17 తేది ఒంగోలు సభలో ఒక పన్నీరుపువ్వును వేలంవేయగా, శ్రీ కంచర్ల రంగయ్యచౌదరి దానిని పదిరూపాయలకు కొని, రక్తదానానికికూడా తనసంసిద్ధతను తెలియజేసారు.
>
> ఏడాదిబాలిక చిరంజీవి బూస్సి లక్ష్మి తన ఉంగరాన్ని కలెక్టరుకు అందించింది. శ్రీ రాజగోపాల్ దానిని పరమానందంతో అందుకొని, ఆలిక్షను ముద్దులాడారు.
>
> —బీమలమర్రి వెంకటేశ్వరరావు.

తాళ్లూరు సమితి

సమితి రక్షణనిధి సంఘ ప్రారంభోత్సవం కందుకూరు ఆర్. డి. ఓ. శ్రీ సిహెచ్. వెంకటరామయ్యగారిచే 21 తేది జరుపబడింది. సమితి అధ్యక్షుడు శ్రీ జి. శ్రీరాములు, శాసనసభ్యుడు శ్రీ దిరిశాల వెంకటరమణారెడ్డిగారలు దేశం ఎదుర్కొంటున్న అత్యవసర పరిస్థితిని వివరించి, రక్షణనిధికి ముఖ్యంగా బంగారు యివ్వవలసిన అవసరాన్ని వివరించారు. సమావేశంలో ఈ క్రింది విరాళాలు ప్రకటింపబడినవి—

జి. శ్రీరాములు (సమితి అధ్యక్షుడు) రు 116; యం. చెంచయ్య (సమితి ఉపాధ్యక్షుడు) 116; బి. కృష్ణారెడ్డి, మాధవరం ప్రజలు 208; ఎస్. కోటిరెడ్డి 116; బి. రామలింగయ్య 58; యారసి వెంకటస్వామిరెడ్డి 116; నలబోతు రామయ్య తదితరులు 116; మారం పాపిరెడ్డి 58; మెడగం చెన్నారెడ్డి 58; మహిళామండలి

—తరువాత 9 వ పేజీలో



నేఫాలో మన సరిహద్దు: చైనా కోరుతున్న హద్దు

———: 1962 సెప్టెంబరు 7 తేది చైనా, ఇండియా సైనిక శ్రేణులను వేరుచేస్తున్న గుర్తు. అంటే మెక్‌మహాన్‌రేఖ అన్నమాట.

- - - -: చైనా తమ 1960 మ్యాపులో తమ భాగంగా గుర్తించుకున్న మన ప్రాంతం. అంటే దాదాపు నేఫా అంతా అన్నమాట.

నెల్లూరు నలుచెరగుల్లో

విమర్శకుడు

శ్రీ గోపాలరెడ్డి

కేంద్ర సమాచారశాఖామాత్యులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు 6-1-62 తేది గుంటూరునుండి నెల్లూరుకువచ్చి 6 నుండి 10 తేదివరకు జిల్లాలో పర్యటిస్తారు. 10 తేది ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదుకుపోయి, అక్కడనుండి 12 తేదిఢిల్లీకిబయలుదేరెదరు. జిల్లాలో వారి పర్యటనకార్యక్రమం మరువారం.

భూమి తనఖాబ్యాంకు

రాష్ట్ర భూమి తనఖాబ్యాంకుకు జరిగిన ఎన్నికలో డైరెక్టరుగా పోటీచేసిన శ్రీ వంగల్లు కోదండ రామరెడ్డిగారు ఓడిపోయారు. శ్రీ దువ్వూరు బలరామరెడ్డిగారు గెలిచారు.

శ్రీ కోదండరామరెడ్డికి సహాయపడగల సన్న శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు శ్రీ బల. రామరెడ్డిగారికే పనిచేసారు. కోదండరామ రెడ్డిగారికి వాగ్దానంచేసిన అర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారి సోదరుడు శ్రీ వెంగళ రెడ్డిగూడా చివరిక్షణంలో శ్రీ బలరామరెడ్డి పేరును ప్రతిపాదించారు. ఫలితంగా శ్రీ కోదండరామరెడ్డి ఓడదిచేశ........ విషయం ఫువమాగించమంటారు?

రాజకీయాలలో నమ్మకం పారపాటు గాని, మాట తప్పడమనేది ఆశీపతీయం గాదు. కోదండ రామరెడ్డిగారికి ఇది మరొక మంచి అనుభవం.

చేనేతఎన్నిక

రాష్ట్రచేనేత సహకారసంఘానికి జరిగిన ఎన్నికలో విశ్వప్రయత్నంచేసిన శ్రీ తిరుమీథుల రామకృష్ణయ్య, నిర్వాహకులు తమవారుగా వుండినూడా,తనను బలపరచే సభ్యులను సమావేశంలో పాల్గొనే అవకాశం కల్పించలేక, చేనేతశాఖ డైరెక్టరు పదవిని చాగా స్థిత కన్నా డు. రామకృష్ణయ్య పక్షం సభ్యులు పెడనలో వుండ బడి, ఎన్నికసమయానికి తీసుకరావటంలో, మార్గమధ్యంలో కలిగిన అటంకంవల్ల, సహానికి నిజమైనవారికు చేరలేకపోయారని, అ కారణంగా సమావేశంలో పాల్గొన లేక పోయారని, అందువల్ల మారాని సోమిస్కుగారి అక్కడ శ్రీ పి. రంగయ్య (మైపాడు) పోటీకుండా ఎన్నికైనారని తెలుస్తున్నది. రామకృష్ణయ్య సభ్యులు పాల్గొనివుంటే వారు గెల్చివుండే అవకాశ

మొండినవుంటారు.

నిర్బంధంలో పుంద బడే సభ్యులతో జరిగే ఎన్నికలు పేమిఎన్నికలు! ఏమి ప్రజాస్వామికము!!

నెల్లూరు – గూడూరు రోడ్డు

నెల్లూరు – గూడూరుమధ్య 25 తేది సాయంకాలంనుండి సరాసరి రాకపోకలు సాగుతున్నవి.

కలరా

నెల్లూరుటవున్‌లో ఈ వారంలో 14 మందికిసోకి, 8 గురు మరణించారు. ఇప్పటి వరకు మొత్తం 41 మందికిసోకి 8 మంది మరణించారు. హెల్తాఫీసరు డాక్టరు వివేక్ చురుకుగా నిరోధకృషి గావిస్తున్నారు.

నెల్లూరుజిల్లాలో 22 తేదితో అంత మైనవారంలో 24 మందికిసోకి 11 మంది చనిపోయారు. కొడవలూరు, పద్మనాభుని సత్రం; సీతానగరం, గోనిగుంటపాలెం, తడ్డపాడు (పొదిలి తా॥); నిడిగుంటపాలెం మరా అల్లంపారికండ్రిగ, నెల్లూరు విలేజ్ II మజరా వెలమవారిదిన్నె, కనుపర్తిపాడు, పెనుబర్తి, రాజుపాళెం- జిల్లాలో కలరాకు గురియైనగ్రామాలు.

కీ. శే. కొప్పోలు సుబ్బరామరెడ్డి

బహుసార్లు కారాగారవాసాన్ని గడిపిన అజ్ఞాత స్వాతంత్ర్యవీరుడు శ్రీ కొప్పోలు సుబ్బరామరెడ్డి 23 తేది గండవరంలో దివంగతులైనారు. ఈ దేశభక్తుని ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక. వారికుటుంబానికి మా సానుభూతి.

నెల్లూరు బజారు

మొలగొలుకులు పు. రూ 380-00

ఈ వారం లో ధర పదిరూపాయలు పెరిగింది.

కోర్టుతీర్పులు

ఎండ్రిన్ కల్లుతో హత్య: ఉరిశిక్ష

నెల్లూరు తాలూకా కప్పలదొరువు కాపు కస్తూరు ఉవ్వల ఉరఫ్ నిమ్మకెంచయ్య, వల్లూరు వాస్తవ్యుడు మేనాటి లక్ష్మయ్యను కల్లులో ఎండ్రిన్ కలిపియిచ్చి హత్యచేసాడని మోపబడిన అభియోగాన్ని, అడిషనల్ జిల్లాసెషన్సుజడ్జి శ్రీ వి. శ్రీనివాసరావు గారు విచారించి, ముద్దాయికి ఇం. పి. కో. 302 క్రింద ఉరిశిక్ష విధిస్తూ, 24 తేది తీర్పుచెప్పారు.

తనచెట్ల కల్లు లక్ష్మయ్య దొంగతనంగా త్రాగుతున్నాడని చెంచయ్య అనుమానించి, అతనిమీద క్రోధంవహించి, 30-3-62 తేది మేనాటి రమణయ్య, వినరామయ్యలతో కలసి కల్లు త్రాగుటకుగా లక్ష్మయ్య చెంచయ్య ఇంటికిపోగా, చెంచయ్య లక్ష్మయ్యకు ఇచ్చిన కల్లులో ఎండ్రిన్ కలిపి యిచ్చాడని, దాంతో లక్ష్మయ్య మరణించాడని, ఇది వుద్దేశ్య పూర్వకంగా జరిగిన హత్యఅని ప్రాసిక్యూషన్ వాదం. ప్రాసిక్యూషన్‌పక్షంగా 19 మంది సాక్షులు విచారింపబడినారు. డిఫెన్సుకు సాక్షులు లేరు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు శ్రీ కొండా రామచంద్రారెడ్డి; ముద్దాయికి శ్రీ వి. శ్రీనివాసులు, సంజీవరావుగారలు వాదించారు.

పెద్దయ్యకు శిక్ష ఖాయం

13-10-61 తేది నర్ర సుబ్బమ్మను చిత్రహింసలకు గురిచేసినాడనే నేరానికి లేగుంటపాడు కమ్యూనిస్టు శ్రీ నర్ర పెద్దయ్యకు 2 సంవత్సరాలశిక్ష, 250 జుల్మానా; అతని తమ్ముడు బుజ్జయ్యకు 1 నెల వంతున నెల్లూరు ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటుగారిచే గత 30 తేది విధించబడిన శిక్షలను ఖాయపరుస్తూ, అప్పీలులో, జిల్లాజడ్జి శ్రీ వి. ఎల్. నరసింహారావుగారు తీర్పుచెప్పారు.

రివాల్వర్ దొంగకు 3 ఏండ్లు

9-3-62 తేది రాత్రి నవాబుపేట పోలీస్‌స్టేషనులో రివాల్వరు, తోటాలు, కొన్ని బంగారునగలను అపహరించిన సందర్భంలో, తర్వాత రివాల్వరుతోసహా దంద్రగిరిలో అరెస్టుగావింపబడిన కె. రామకృష్ణ అనువానిపై మోపబడిన నేరాలను అడిషనల్ జిల్లా సెషన్సుజడ్జి శ్రీ శ్రీనివాస రావుగారు విచారించి, ముద్దాయికి ఇం. పి. కో. 457 క్రింద 2 ఏండ్లు; ఇం. పి. కో. 75 సెక్షనుతో కలిపి 380 క్రింది 3 ఏండ్లు శిక్షలువిధిస్తూ, రెండు శిక్షలు ఏకకాలంలో మందు అనుభవించవలసినట్లు, 17 తేది తీర్పుచెప్పారు.

ప్రాసిక్యూషన్‌కు శ్రీ కొండా రామచంద్రారెడ్డి; ముద్దాయికి ప్రభుత్వ నియమిత న్యాయవాది శ్రీ ఏ. అంకిరెడ్డి వాదించారు.

త్రోసివేయబడిన కేసులు

28-7-62 తేది పాత్మిపాలెం గ్రామస్తులు చెన్నారెడ్డి చినసుబ్బారెడ్డి, కొండ్రపూడి వెంకటశేషారెడ్డిగారలను దారికాచి, కర్రలతోకొట్టి, బల్లెములతో పొడిచి హత్య చేయ ప్రయత్నించారని తంబాపురం అంజయ్య, తానా రమణయ్య, దామరమడుగు కోటయ్యలపై మోపబడిన నేరాన్ని అడిషనల్ జిల్లాసెషన్సుజడ్జి విచారించి, ప్రాసిక్యూషన్ సాక్ష్యం పరస్పరభిన్నంగా వున్నదనిభావిస్తూ, ముద్దాయిలకు సందేహఫలిత మిస్తూ, నిర్దోషులుగా నిర్ణయిస్తూ తీర్పు చెప్పారు.

ముద్దాయిలకు శ్రీ సి.వి.సుబ్బరామయ్య; ప్రాసిక్యూషన్‌కు శ్రీ రామచంద్రారెడ్డి గారలు వాదించారు.

. . .

బోయపాళెం హరిజనవాడలో సాక్ గురవయ్యను హత్యచేశాడని, చిన వెలుగొండయ్యపై హత్యాప్రయత్నం చేసాడని దుగ్గిపల్లి బాలనరసయ్యపై పెట్టిన కేసును, జిల్లా సెషన్సు జడ్జి శ్రీ నరసింహారావుగారు విచారించి, ఆత్మరక్షణార్థంగాక, వుద్దేశ్యపూర్వకంగా హత్యా ప్రయత్నం జరిగినట్లు ప్రాసిక్యూషన్ రుజువుచేయలేక పోయిందని భావిస్తూ, కేసును త్రోసివేస్తూ, తీర్పుచెప్పారు.

ఈ కేసులో డిఫెన్సుకు శ్రీ సారంగపాణి; ముద్దాయికి ప్రభుత్వ నియమిత న్యాయవాది శ్రీ యం. సుందరాచారి వాదించారు.

గడియారాల దొంగకు 6 నెలలు

4 టైంపీసులు, ఒక కేబిల్ ఫ్యాను, కొన్నిగుడ్డలు దొంగతనానికి సంబంధించి 11 తేది అనుమానంతో అరెస్టుగావింపబడిన కాడిశ హనుమంతరావు వద్ద, చోరీ వస్తువులు దొరికి, మేజిస్ట్రేటు కోర్టులో కేసుపెట్టగా, 6 నెలలు శిక్షవిధించబడింది.

దేశరక్షణనిధి సహాయార్థం

విశ్వోదయ-కావలి అధ్వర్యంలో

6-1-63 తేది సా॥ 6 గం॥కు

కావలి కళాశాల ఆరుబయలు రంగస్థలంలో

రాజసులోచన పార్టీ

వారి కూచిపూడి నృత్యాలు

రేట్లు:- రూ. 10, 5, 1.

చిత్ర సమీక్ష

చిట్టితమ్ముడు

శ్రీ విజయగోపాల్ వారి 'చిట్టితమ్ముడు' నెల్లూరువాడే! అసలుపేరు చిరంజీవి.

హాస్పిటల్లో పుట్టాడు. పుట్టగానే తల్లి చనిపోయింది. తండ్రి వున్నాడు. ఎవరో తెలియదు.

అమ్మలేని అతని బ్రతుకు చిమ్మచీకటైంది. నెల్లూరులో ఒక అనాథ శిశుశరణాలయంలో పెరిగాడు. చిట్టితమ్ముడు చిన్నవాడైనా చాలా గట్టివాడు. నీతిగా బ్రతకాలంటాడు. న్యాయం జరగాలంటాడు.

అనాథ శిశుశరణాలయంలో వున్నబాల బాలికలకు కడుపులుకాల్చి, ఆ సంస్థ నిర్వాహకులు పొట్టలు నింపుకుంటూ వుంటారు. భరించరాని ఆకలితో అందరి తరపునా ఒకరోజు చిట్టితమ్ముడు 'అన్నం ఇంకొంచెం పెట్టమని'-అడుగుతాడు. ఆ శరణాలయం పుట్టింగా ఆ విధంగా అడిగిన పిల్లలులేరు. యింక చిట్టితమ్ముడు అక్కడ వుంటే ప్రమాదమని మెల్లిగాఅతన్ని బైటకు సాగనంపుతారు.

నెల్లూరువదలి మద్రాసు చేరుకుంటాడు చిట్టితమ్ముడు. ఒక జేబుదొంగల ముఠా దగ్గరకు తీస్తుంది. పిడికిగూడా దొంగతనాలనేర్పాలనుకుంటారు. దొంగతనమంటే చిట్టితమ్ముడు అసహ్యించుకుంటాడు. ఆ ముఠాలోవున్న 'సుబ్బులు' అనే అమె (రాజసులోచన) చిట్టితమ్ముణ్ణి స్వంత తమ్ముణ్ణిగా చూడుకుంటుంది. చిట్టితమ్ముణ్ణి చాలా అపదలనుండి రక్షిస్తుంది.

చిట్టితమ్ముడు విధివశాత్తు అనాథఅయ్యే వేగాని, అతని తండ్రితరపు ఆస్తి అతనికి చాలావుంది. ఆ ఆస్తినిని స్వాహాచెయ్యాలని, చిట్టితమ్ముణ్ణి, పినతండ్రి చంపించాలనుకుంటాడు. కాని సుబ్బాసహాయంతో ప్రమాదంతప్పుతుంది. అంతేకాదు దొంగల ముఠానుగూడా పట్టుకుంటారు. ఆనాథ అనుకున్న 'చిట్టితమ్ముడు' అనుకోకుండ ధనవంతుడైపోతాడు.

'కెల్లి చంద్రశేఖరరెడ్డి, ముంగమూరు ప్రసర్స్' - నిర్మించిన యీ చిత్రం తిలక్ దర్శకత్వం క్రింద విజయవంతంగానే తయారైందని చెప్పాలి.

చిత్రంలో, 'అన్నం ఎక్కువ కావాలి'- అని, అనాథ శిశుశరణాలయం నిర్వాహకులను అడిగేసంఘటన చక్కగావుంది. అద్భుత బాలనటుడు వెంకటరమణ చాలా సొంపుగా నటించాడు. దొంగలముఠాలో కొంతమంది చిట్టితమ్ముణ్ణి దొంగతనం చెయ్యమని ప్రోత్సహిస్తారు. దొంగతనం చెయ్యటమంటేచిట్టితమ్ముడికిపరమఅసహ్యం. అలాంటి సన్నివేశాలుగూడా బాగున్నాయి. అక్కడగూడా వెంకటరమణ తన అమాయకతను, నీతిని, వెలిబుచ్చుకుంటూ మంచి భావవ్యక్తీకరణ చూపాడు.

కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, చదలవాడ, సూర్యకాంతం వారిపాత్రలను చక్కగా పోషించారు. రాజసులోచన నృత్యాలు మరింత కలిగిస్తున్నాయి.

కె. వి. యస్. శర్మ, దాదాగా నేర్పుగా నటించాడు. అతని 'మేకప్' పాత్రోచితంగా కుదిరింది.

కొండేపాటిమాటల్లో బిగువుంది. ఆరుద్ర పాటల్లో కమ్మదనముంది. 'అరగాలి, అరగాలి'; 'విస్కీ బ్రాందీ విస్కీ' అనేపాటలు బాగున్నాయి.

చిత్రంలో నెల్లూరు దృశ్యాలు కొన్ని చాలా చక్కగా తీశారు. పెన్నావద్ది నీటి ఆనకట్ట, పెన్నబ్రిడ్జి, రంగనాథస్వామి దేవాలయం, దర్గామిట్టలో మసీదులు చూపారు. లక్ష్మణ్‌గోరె, ఫోటోగ్రఫీ యీ దృశ్యాలకు ఆకర్షణ కలిగించింది.

—గిద్దలూరు గోపాలరావు

పంచాంగం

డిసెంబరు 27 తేది మొదలు జనవరి 25 తేది వరకు పుష్యమాసము.

ముక్కోటి

జనవరి 6 తేది సూర్యోదయాత్పూర్వం ముక్కోటి ద్వారదర్శనం.

డిసెంబరు తిథులు

29 శని	తదియ	రా. 3-17	గం.వ
30 ఆది	చవితి	రా. 1-57	గం.వ
31 సోమ	పంచమి	రా. 12-12	గం.వ

1963 జనవరి తిథులు

1 మంగళ	షష్ఠి	రా. 10-06	గం.వ
2 బుధ	సప్తమి	రా. 7-45	గం.వ
3 గురు	అష్టమి	సా. 5-16	గం.వ
4 శుక్ర	నవమి	మ. 2-43	గం.వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వర్లుశాస్త్రి.

విద్యార్థులకు మా నూతన సంవత్సర శుభాకాంక్షలు

చక్కని విద్యాబోధనకు దీర్ఘట్యుటోరియల్ అనుభవమునకు గ్యారంటీ శిక్షణకు పేరు పొందిన విద్యాసంస్థ

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి,

51, ఆచారివీధి - నెల్లూరు (స్థా: 1950)

ఈ అక్టోబరు S.S.L.C. పరీక్షా ఫలితములు 87½% అని తెలుపుటకు మిగుల సంతోషించుచున్నాము.

తప్పిన విద్యార్థులు తగ్గింపుఫీజుకు ఈ కాలేజీలో చేరి మార్చి పరీక్షలో నిర్భయంగా ప్యాసగుటకు తగిన ఉత్తమశిక్షణను పొందవచ్చును. ఈ 2 నెలలలో ప్యాసగుటకు కావలసిన సంపూర్ణ శిక్షణ యివ్వగలము.

నిస్సందేహంగా త్వరగాచేరండి! మా ఉత్తమశిక్షణతో మంచిమార్కులు పొందండి

ముఖ్యంగా ఇంగ్లీషు - లెక్కలకు - సైన్సులకు సాటిలేని ఉత్తమశిక్షణ!

P.U.C. 7thForm. మెట్రిక్, ఆంధ్ర & శ్రీ వెంకటేశ్వర

S. S. L. C., 2 నుండి 6 ఫారములకు

అన్ని సబ్జక్టులలో తరగతులు జరుగుచున్నవి.

బాలికలకుకూడ ప్రత్యేక తరగతులు జరుగుచున్నవి.

☞ తగ్గింపు ఫీజు ఈ మార్చి పరీక్షలకు మాత్రమే.

డి. శ్రీనివాసరావు (డైరెక్టరు) డి. వెంకయ్య, M.A., (ప్రిన్సిపాల్)

నెల్లూరుజిల్లాలో ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, ఏ. సి. పర్యటన

ప్రతిచోట రక్షణనిధి సమర్పణ: వేలంలో వేలవిలువ పలికిన మంత్రులపూలమాలలు

గుంటూరుజిల్లాలో మూడురోజుల పర్యటన ముగించుకొని, 27 వేది ఉదయం రెండురోజుల నెల్లూరునందారానికి ఒంగోలు నుండి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ సిలం సంజీవరెడ్డిగారికి, జిల్లా హద్దు అయిన ముసినదివద్ద జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జిల్లా కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ ప్రభృతులు స్వాగతమిచ్చి పౌదిలికి తీసుకొనివచ్చారు. ముఖ్యమంత్రితోగూడా జలవిద్యుత్ శాఖామాత్యులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, కాసులమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజాగారలుగూడా విచ్చేశారు.

పౌదిలి: ప్రాథమిక పాఠశాల ఆవరణంలో సభజరిగింది. శాసనసభ్యుడు శ్రీ కాటూరు నారాయణస్వామి మంత్రులకు స్వాగతమిచ్చారు. సమితి అధ్యక్షుడు శ్రీ యం. రామిరెడ్డి మంత్రులిరువురికి వినతి పత్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రికి వేసిన రెండు పూలమాలలను తర్వాత సమితి అధ్యక్షుడు శ్రీ కందుకూరు వీరకోటయ్య రూ 1002 లకు వేలంలో కొన్నారు. పౌదిలి సమితివారు రక్షణనిధికి మొత్తం రూ 20,000 లు సమర్పించారు.

కనిగిరి: సభకు శ్రీ పి. సి. సుబ్బారెడ్డి అధ్యక్షతవహించారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దేవిరెడ్డి లక్ష్మిరెడ్డి స్వాగత పత్రం సమర్పించారు. రాష్ట్ర కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వి. రామసుబ్బారెడ్డిగారుగూడా ఒక వినతిపత్రం యిచ్చారు. ముఖ్యమంత్రి మూలహులను సలదండవాసి శ్రీ రామానాయుడు రూ 1116 లకు స్వీకరించారు. రక్షణనిధికి కాంట్రాక్టర్లుగా రూ 25,250 లు సమర్పించబడింది.

పెలిగండ్ల: శాసనసభ్యుడు, సమితి అధ్యక్షులైన శ్రీ పులి వెంకటరెడ్డి మంత్రులకు స్వాగతమిచ్చారు. శ్రీ సంజీవరెడ్డిగారికి వేసిన పుష్పహారాన్ని శ్రీ తిరుపతినాయుడుగారు రూ 501 లు కొన్నారు.

కందుకూరు: శ్రీ పి. సి. అధ్యక్షతవహించిన సభలో, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మిట్టపల్లి కాంకృష్ణ మంత్రులకు స్వాగతమిచ్చారు. ముఖ్యమంత్రి మూలహులను జిల్లాపరిషత్తు సభ్యుడు శ్రీ లింగారెడ్డి రామకృష్ణారెడ్డి రూ 1116 లకు కొన్నారు.

కావలి: ముఖ్యమంత్రికి సమితి అధ్యక్షుడు వేమిరెడ్డి అయ్యపరెడ్డి రక్షణనిధికి రూ 25,599-96 లు సమర్పించారు. చివరకు సమితి అధ్యక్షుడు శ్రీ గుట్టా పాటి కొండపనాయుడు రక్షణనిధికి సమితి పక్షంగా రూ 10,000 లు యిచ్చారు. ముఖ్యమంత్రి మూలదండను శ్రీ కొండవ నాయుడు; శ్రీ పి. సి. మాలను చిరంజీవి దేవిరెడ్డి అనిలకుమారరెడ్డి రూ 1,116 లకు పంతుల వేంలో కొన్నారు.

కావలితో ముఖ్యమంత్రిగారి తొలిరోజు కార్యక్రమం ముగిసింది. ప్రతిచోట స్థానిక కాసరాలనుగూర్చి నివేదించబడింది. వాటన్నిటికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు. ఆ వివరాలు మరువారం

ప్రతిసభలో మంత్రులిరువురు తమ పర్యటనోద్దేశ్యాన్ని వివరించారు. శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు వైనాతో యుద్ధం అయిపోలేదని, ఇప్పటికి జరిగిన అవమానం, కలిగిన అవతిష్ట తిరుగా కలుగకుండా అప్రమత్తంగా వుండాలని హెచ్చరించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వుపన్యసిస్తూ–"ప్రధాని నెహ్రూ సందేశాన్ని మీకు అందజేయడానికి నేను వచ్చాను. యుద్ధానికి శక్త్యానుసారం విరాళాలివ్వవలసిందిగా ప్రజలకు; పంటలు ఎక్కువగా పండించమని రైతులకు; ధరలను పెరగనీయకుండా వుండమని వ్యాపారస్తులకు శ్రీ నెహ్రూ విజ్ఞప్తి. దానిని మీరందరూ అనుసరించాలె" అన్నారు.

యుద్ధంఆగలేదని, అది ఏనాటైనా పునర్విజృంభించవచ్చునని, కావున రక్షణనిధి సేకరణ కొనసాగాలని చెప్తూ, కమ్యూనిస్టుల వైఖరిని నిశితంగా విమర్శించారు ముఖ్యమంత్రి. —మా. వి.

— —

గూడూరువార్తలు

వైశ్యయువకుని దారుణహత్య

సైదాపురం పోలీస్ నిర్బంధంలో ఒక యువకుని దుర్మరణం

27 వేది రాత్రి 8–30 గంటల సమయంలో, ఉప్పూ పొలిస్టేషనూ సమీపంలో, మునిసిపల్ ఆఫీసు దక్షిణపు ప్రహరీగోడ క్రిందవున్నరోడ్డులో, వాకాడు రమణయ్య అను 23 సంవత్సరాల అవివాహిత వైశ్య యువకుడు ఎడమకొమ్ముపై మూరుపోట్లతో పొడువబడి వుండగా చూడబడి, పోలీస్‌కే వెంటనే అన్నతికి తీసుకపోబడగా, అప్పటికే మరణించివట్లు డాక్టరు చెప్పారని; అన్నతిలో అతని శరీరము నుండి కత్తిపీటవేయబడిందని తెలుస్తున్నది. శవపంచాయితీ, పోస్టుమార్టెమ్ జరిగినవి.

ఉప్పూలో తీవ్రమైన అలజడి కల్గించిన ఈ హత్యవిషయమై డివై. ఎస్. పి. శ్రీ కె. ఎన్. శ్రీరాములు అధ్వర్యాన, సి. ఐ. శ్రీ పి. వరదరాజులు, యస్. ఐ. శ్రీ రామమూర్తిగారలు దర్యాప్తు జేస్తున్నారు. ఈ సందర్భంలో ఇంతవరకు ఎవ్వరూ అరెస్టు గావింపబడలేదు.

సైదాపురం చావు

మైకాగనుల కేంద్రమైన సైదాపురములో 21–12–62 వేది ఉదయం బస్టాండు సమీపంలోని బి బంకువద్దవుండిన వంజివాక హరనాథ్ అను 20 పిండ్ల యువకుని పొలిస్‌వారు స్టేషనుకు తీసుకపోయారని; కొద్దిసేపటిలో స్పృహతప్పిన స్థితిలో ఆ యువకుని పొలిస్‌వారు బండిలో హాస్పిటల్‌కు తీసుకపోయారని; ఆ యువకుడు అచ్చట అప్పుడే మరణించాడని తెలుస్తున్నది. పొలిస్‌కస్టడీలో జరిగిన హరనాథ్ హఠాన్మరణం ఆ గ్రామములో తీవ్రమైన అలజడిని కలిగించింది.

నెల్లూరు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ డి జగదీశన్ 22 వేది సైదాపురంలో ఇన్‌క్వెస్టు సందర్భంలో వంచాయతీదార్ల అభిప్రాయములు తెలుసుకున్నట్లు తెలుస్తున్నది. వారే ప్రథమ విచారణగూడా జరువువున్నట్లు తెలుస్తున్నది. శవపరీక్ష గూడూరుడాక్టరు అబ్దుల్ ఖుద్దూస్‌గారిచే సైదాపురం ఆస్పత్రిలోనే జరుపబడి, కడుపులోని పదార్థాలు రసాయనిక పరీక్షనిమిత్తం హైదరాబాదుకు పంపబడినట్లు తెలుస్తున్నది.

నవగ్రహ ప్రతిష్ఠాపన

గూడూరులోని శ్రీ కామాక్షీదేవి సమేత మూలస్థానేశ్వరస్వామివారి దేవాలయము నందు ఈనెల 4 వ తేది మొదలు 6 వ తేదివరకు నవగ్రహప్రతిష్ఠాపన హోమములు జరిగినవి. ఆఖరురోజున పీఠలకు అన్నదానంచేసారు. ఈ ఉత్సవ కార్యక్రమము శ్రీ స్వయంపాకుల వెంకటశేషయ్య శాస్త్రులు, వీమని అయ్యతకృష్ణయ్యశాస్త్రులు గార్ల అధ్వర్యంలో జయప్రదంగా సాగింది. దేవస్థానధర్మకర్త శ్రీ బొమ్మిరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు నవగ్రహ విగ్రహములను తెప్పింది బహుకరించుటయేగాక, ఉత్సాహంతో కార్యక్రమంలో తోడ్పడినారు. కె. వెంకటసుబ్బయ్య పంతులుగారు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు కార్యక్రమనిర్వహణ కృషి ప్రశంసనీయము.

ఆక్రమణలు తొలగింపు

నెల్లూరుజిల్లా కలెక్టరు, గూడూరు సబ్ కలెక్టరు, మున్సిపల్ కమీషనరు గూడూరు మున్సిపల్ విరియాలోని అత్యావశ్యకమైన ఆక్రమణలను తొలగింపుటకు నిర్ణయించి, ఆ ప్రాంతాలను సందర్శించారు. చెరువు కట్టపట్టనున్న ఆక్రమణల తొలగింపుకు నోటీసులిచ్చినట్లు తెలుస్తుంది.

బోదకాలు నివారణ

గూడూరుపట్టణంలో బోదకాలు నివారణకై బరిశోధనలుజరిపి, తగుచర్య తీసుకొనుటకు ఆరోగ్యశాఖ డైరెక్టరేటునుండి తగు సిబ్బంది రానున్నట్లు తెలుస్తూంది.

డ్రయినేజి స్కీము

యీ నెల 17-వ తేదిన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో, డ్రయినేజి స్కీము పరిశోధన చేయుటకు రూ. 7,800 లు యిమ్మటకు అంగీకరిస్తూ, సదరు పరిశోధనలు సత్వరంగా జరుపవలసినదిగా ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించబడింది.

ప్రజారక్షణ మండలి

గూడూరుపట్టణ ప్రజారక్షణ మండలి ప్రథమ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ పొన్నలదారు కోటారెడ్డి ధరల పెరుగుదలను అరికట్టాలని, ఉత్పత్తులు పెంచాలని, రక్షణనిధికి సమితివ్యక్తులందరూ కలసి 3 లక్షలు వసూలు చేసి ఈనెల 28 వేదిన రానున్న ముఖ్యమంత్రికి అందజేయాలని ఉద్బోధించారు. గూడూరు సబ్‌కలెక్టరు శ్రీ ఆర్. యం. శాస్త్రి మాట్లాడుతూ, పత్రప్రచారాలకు బోలివ్యక్తులవసరమని, విరివిగా విరాళాలివ్వమని అభ్యర్థించారు. రక్షణకమిటీ కన్వీనరు, మునిసిపల్ కమీషనర్ శ్రీ వై. వెంకటరమణారెడ్డిగారి వందన సమర్పణతో కార్యక్రమం సమాప్తమైంది.

—

హైదరాబాదులేఖ

(మొదటి పేజీతరువాత)

టూనేవున్నారు. ఎత్తులు, పొత్తులు కుదుర్చుకుంటూనేవున్నారు. మంత్రిమండలి అంతా ఒకటే అయినా, పీఠత్వంలోనూ విన్నత్వం వుండనే నూత్రాసుగుణ్యంగా యీ మంత్రిమండలి పీఠత్వంలోనూ మంత్రుల విన్నత్వాలు, తిరిగి ఆ విన్నత్వాలలో మమేకత్వమూ బయలుదేరుతున్నట్లున్నది. ఇదంతా పసిగట్టి, చూరదృష్టిలోనే, ఎందు వైనామందిదని అల్లూరిని కదిలిందాలనే ఆలోచన బయలుదేరిందేమో!

ఇక అల్లూరికి సంబంధించినంతవరకు మంత్రిగా వుండబానికి అయనకు వ్యతిరేకంగా అజేవణలేకున్నా, సంవత్సరంక్రితం సంజీవయ్యసడదిన మార్గాన్ని యింతతొందరలో వారు వదిలేనమ్మకంలేదు. అనలు యాదవకులంలో 'మునలం' వుట్టివుండకపోతే, యిలాంటి ఆలోచనలు బయలుదేరుతాయా? అని తన్ను తాను ప్రశ్నించుకుని, రంధ్రాన్వేషణ ప్రారంభించకుండా, నూచదరులతో సంప్రతింపులు జరుపకుండా యేకాకిగా మంత్రివర్గంలోకి పిలిచిన తడవుగా హరిపోయేటంతటి అవకాశవాదమును అయన ప్రదర్శించేందుకు సాహసించగలరా?

ఇటీవల కొంతకాలంగా అయన అస్పత్రిలోనేవున్నా, రాష్ట్రవ్యవహారాల నడకను మాత్రం అత్యంత సూక్ష్మదృష్టితో పరిశీలిందుకొస్తున్నట్లే వినికిడి. దానికి తగినట్లుగానే హైదరాబాదుకు రాబోతూ, మంత్రివర్గీయుల మధ్యనిషేధ నిర్మూలనా మంత్రంపై విడుగునుబడవేసి పరిణయులు చేరారు. అయన హైదరాబాద్ చేరుటను, సాంతం కాలునిలద్రొక్కుకోకముందే ఆ మంత్రంకాస్తా మటుమాయమై పోయింది. ఇది అయనలో తొలివిజయం పలిగించి నంతసూతనోత్సాహాన్ని కల్గించినట్లయింది. జనవరి నెలాఖరులో శ్రీ అల్లూరి తిట్టి వెళ్ళ

ఫిడేల్ నాయుడికి చూపు యివ్వగలనని డా. మోదీ

అందరు డాక్టర్లసాధ్యంకాదని వదలిన శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారికి కాను చూపు నివ్వగలనని శ్రీ మోది మొన్న తిరుపతిలో ప్రసంగ సందర్భంలో అన్నారట. నాయుడుగారు ఎందుకుప్రయత్నించగూడదు?

సున్నారు. అక్కడ వారాక పక్షంరోజులు విడాణం వేయనున్నారట.

ఈ లోగా మాజీమంత్రి వర్గీయులు, రాష్ట్రం అంతటినుంచి, నేటి మంత్రి వర్గీయుల అవకతవకలు గురించి, అవకంపాలనకు తెస్తూన్న కళంకాలను గురించి వివరాలను సేకరించి, ఒక పెద్ద విమర్శాగ్రంథరాజాన్ని తయారుచేసి, అల్లూరి ముఖతః ఢిల్లీ పెద్దలకు వినిపించాలనే ప్రయత్నంలో నిమగ్నులై వుంటారకు. ఇక సంజీవయ్య నలహాహైన, అగ్రనాయకుల అభీష్టంహైనా వారి ఉమ్మడిచర్య అంచరపడి వుండవచ్చుగదా!

—

VIJAYA TUTORIAL COLLEGE,
Lakshmipuram - NELLORE-2
S.S.L.C. Oct. 1962 Result 90% Passed
Efficient and Experenced Teachers handle classes.
Note:- Students who failed in the S. S. L. C. Oct. 1962 may join the College immediately.
Special coaching will be given to such students.
—D. VIJAYAM.
Principal.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు మూలపేటలో రాజాగారి పేటయందు నె. 79 రుగల యిల్లు అమ్మబడును. మొత్తం 40అంకణాల జాగాలో 30 అంకణముల యిల్లు, ఎలక్ట్రిసిటి, కొళాయి, దొడ్డి అన్నివసతులు వున్నవి. స్కూళ్లకు, కాలేజీకి, హుక్కెటుకు దగ్గర, మెయిన్ రోడ్డులో వున్నది.

కె. జనకనందనసింగు
79, రాజాగారిపేట-మూలాపేట-నెల్లూరు

ENQUIRIES SOLICITED
Damodar Factory Envalopes, Files & Stationary of Superior Variety and other Stationery.
Machinery Paints & Chemicals Ltd., (M. P. C Brand)
Chanda Paints (P. C. C. Brand)
District Agents:
S. V. TRADERS,
17/195, Trunk Road (Up Stairs) Near Pogathota Post Office,
NELLORE.

పొలానికి సత్తువే–
రైతుకు బలం
ఆకుసత్తువలోనే పొలం బలపడుతుంది.
జీలగ, వెంపలి, పిల్లిపెసర, నీలి విత్తనాలు.
అన్నిరకముల కూరగాయల, పూల విత్తనాలు,
పైరుకు, మొక్కలకుపచ్చే తెగుళ్లుకు మందులు.
మందుజల్లే స్ప్రేయర్లు బాడుగకు దొరకుచోటు
రైతుడిపో, బారకాస్ – నెల్లూరు

ఇంటిజాగా అమ్మకం

నెల్లూరు ట్రావర్సు పేట 22వ వార్డులో 38 అంకణముల కాళీస్థలం రూ. 4000/- లకు విక్రయించబడును.

వివరములకు:-

వసుంధరణం రాఘవయ్య,

20/458 డోర్ నెంబరు,

ట్రావర్సు పేట నెల్లూరు.

కావలి డి॥ ము॥ కోర్టులో

N. O. S. No. 457 of 1954.

E. P. No. 136 of 1962.

కాకటి కోదండరామరెడ్డి —వాది.

మార్యాపురం అచ్చన్నశెట్టి —ప్రతివాది.

ప్రతివాదికి C. P. C. O. 21, R. 64, 66 ప్రకారం నోటీసు:-

యీ నెంబరున జప్తిఅయిన మీ స్థిరాస్తికి యేలము షరతులు నిర్ణయించుటకుగాను 17-1-63 తేదికి వాయిదా వేసియున్నది. యిందునుగురించి మీకుగల ఆక్షేపణలను సదరు తేది పగలు 10-30 గంటలకు యీ కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున యుక్తపార్టీగా ... చబడును.

—వి. వి. సుబ్రహ్మణ్యం,
డిక్రీహోల్డరు అడ్వొకేటు.

పార్వతీపురం డి॥ ము॥ కోర్టులో

Sc. 212 of 62. O.E.P. 556 of 62

రాగోలు కంచయ్య —డిక్రీహోల్డరు.

కవిరత్నం త్రివేణీపాత్రాణి —జె. డెటర్.

శ్రీకాకుళం జిల్లా, పార్వతీపురం సబ్ డి. యిలాకా పార్వతీపురం ధరిణగన్నాధపురం కా. నెం. 46 రు, P. S. యీనాం మెరక, సుమారు, యీతచెట్లునూ సుమారు యు 1-00 ట్లు విస్తీర్ణంగల మెరకు యిక్ల యీారు షరతులకు లోబడి 8-1-1963 తేదిన పగలు 11 గంటల నుండి సా॥ 5 గం॥ వరకు యేలము వేయబడును. గనుక కావలసినవారు పాడుకోవచ్చునని ఇందు మూలముగా ప్రచురణచేయడమైనది.

డిక్రీహోల్డరు ధర రూ. 300/- లు.

సర్కారుపాట రూ. 500/- లు.

—ఎ. తమ్మినాయుడు అడ్వకేటు

నెర్వీటాల్

నరముల బలహీనత - - రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల భస్మసంపుటితో తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, రక్కని దేహదారుఢ్య మొసగును. నిద్రాకర, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లలీక,తలతిరుగుట,పాలుమాలిక, కాళ్ల, చేతులు మంటలు, తిమ్మిరలు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువానిని వెన్నెటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో దీంతకు మించిన ఔషధము మరొకటి లేదు.

8 ఔ॥ సీసా 5-75 న. పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్

విజయవాడ

బ్రాంచీలు : రాజవీధి - నెల్లూరు.
రాజవీధి - గూడూరు.
బంజెలకోట్లవీధి - నాయుడుపేట.

పసిరికలు - - కామెర్లు

భయపడవనిలేదు

•

డాక్టరు సి. ర మయ్యంగారు.
రంగనాయకుల పేట—నెల్లూరు

గ్రంథ సమీక్ష

దయానిధి

రచయిత: కె. సభా. ప్రచురణ: రమణాపబ్లిషర్స్, హైరోడ్డు,చిత్తూరు. వెల: రూ 2-50 లు.

నేడు వెలువడుచున్న పలువిధములైన గ్రంథములలో నొకటిగా నెన్నదగినదానిలో 'దయానిధి' యను చిన్న కావ్యమొకటి. తత్ప్రచయిత శ్రీ కె. సభాగారు. కరుణామయుమైన శ్రీ రమణమహర్షి జీవితగాథను సహజసుందరముగా, సరసముగా రచించినారు. కావ్యమంతయు పద్యాత్మకమై, శక్తియుక్తమై, చదువరులకు చవిగొల్పుచున్నది. 'శక్తి' 'రక్తి' అను భావములు పికకాహ్వాదయునైనను ఉత్సాహపఱచి, ఉత్తేజపఱచి, ఆవేశపఱచి, గిలిగింతలు పెట్టి, ఒక రూపకల్పన గావింపఁజేయును. ఈ కావ్యమునందును కవికిగల శక్తిశ్రద్ధలు రమణమహర్షి యందు తాదాత్మ్యమునుచెంది రసాంచిత రచన గావింపగలిగినవి. ఒక కరుణామయుని మన మీ చిన్న కావ్యములో చూడగలము. మహనీయుల జీవితగాధలు మరువరానివి, మనోహరమైనవి కదా!

"ఎందరో మహానుభావులు అందరికి వందనము" లన్న గాయక సార్వభౌముడు త్యాగరాజు వారి సంగీతసాహిత్యము నిత్యసత్యమై, మనోజ్ఞమైనది. మహానుభావులకు మనము చేయగలిగినది వందనముకన్న మరేముకలదు? వారు చెప్పిన విజ్ఞానవిషయముల సర్వము చేసికొని, ఆచరించగలిగితే మనమెంతో సుకృతాత్ముల మగుదుము. ఈ కావ్యములో మాతృప్రేమ, తపోమహిమ, భూతదయ, భక్తుల అనుభవవిశేషములు, ప్రకృతి వర్ణన చక్కగా వర్ణితములైనవి. మాతృప్రేమ సభివర్ణించుటలో కవి తాను మాతృమూర్తియైనాడనవచ్చును. రమణమహర్షి యొక్క బాల్యజీవితమునుండి జరిగిన మహాత్మ్యములన్నింటిని సహజముగా వర్ణించినారు. అలఘు సుందరిదేవి నోముల పంటగా జన్మించిన రమణమహర్షి సామాన్యుడుకాదు.

"సర్వసంగపరిత్యాగి సద్వయుఁడుండు
కీర్తిదాహములేని ప్రకృతిహృదయుండు
దివ్యతేజోవిరాజ ప్రదీప్తదితఁడు
రమణిలగవానుడగును పరాత్పరుండు"

గా కవి రమణమహర్షిని చిత్రించినాడు. అంతేకాదు; అరుణగిరిని వర్ణించునప్పుడును కవి నూత్నకావ్యకళను చూపించినాడు. కనుడు.

"ఈ చిన్నకొండలో నే సత్త్వమున్నదో
అణువులుద్దీపించు నాత్మశక్తి...
"ప్రాణమున్నది యిచ్చటి బండలకును,
భావమున్నది యిచ్చటి ప్రతిమలకును,
స్వర్గమున్నది యిచ్చటి పావులకును,
అరుణగిరిశక్తి వర్ణింప నలవియౌనె"
'రమణునాశ్రమమే యనురాగమయము'
అలఘు సుందరిదేవి వెలవేనికానుక
రమణుడు విజ్ఞానరాశియతడు..."
"పరమశివుని దరిశనము సేయువట్ల
సద్భక్తిపెరిగె..."
"కావిటి నాలు తొల్లిదే ప్రతిఫలించు"
గిట్టి చేమోయి పై నేల పట్టియూన
ఆత్మయొకటియె శాశ్వతమగు నిజంబు
అను భావముతో రమణుడు మహర్షి కాగలిగెను.

తపస్సుచే తృణించిన తనయునికొఱకు రావచ్చియున్నదెడి తల్లిప్రేమను కనుడు.

"విద్యాలేనట్లతిదీనుండవై యిడు
తపియించగా నీకు దగదురెమ్మ"
"కండలుకరగించి గుండెల మండించి
యండిపోయెదవన్న యోటిబిడుల
కైలాసగిరివాను కరుణ పొందగలట్టి
కాలమ్ము ముమ్మందు గలదుసుమ్ము
"పుల్లవలెనెండితివి బాలు పున్నమింక
జడలుకట్టినవే శిరోజములు తండ్రి!
"కండలుకండలై గుండెలుగుండెలై
పండిన నా నోము పంటవీవు
"నవమానములుమోసి ఇవ తీవములనిద్ర
కన్నాను అమ్మను కాంచలేవ"

అని తల్లి రమణునెంతో ప్రతిమిలాడినను అతడు మౌనమూని పలుకడమ్మెను. భూతదయామయుడైన రమణునియాశ్రమములో ప్రకృతి జంతువులు సహజవైరములుమాని సహవాసముతో జీవించినట్లు వర్ణించినారు. 'అహింసా పరమోధర్మః' అనెడి సూక్తి ఈ కావ్యములో సూచింపబడినది. జంతువులపై రమణుని ప్రేమ అపారము. అందుకే "జాలినొగజిమ్ముబుగ్గ యీ స్వామిగొంతె" అని చెప్పబడినది.

అట్టి మహనీయుని దివ్యగాధ, రసాంచితముగ రచించినారు శ్రీ సభాగారు. పద్యములు అచ్చటచ్చట పరుగులుహారినవి కొన్నిచోట్ల. మొత్తముపై కావ్యము పఠితలకు ఒక దివ్యపురుషుని చరిత్రను తెలుపుచున్నది. 'దయానిధి' చదువదగిన 'సుగుణనిధి'.

సురభి నరసింహము.

జాబిల్లి

రచయిత: ఆర్. ఆర్. ఉప్పటూరి. ప్రచురణ: రమణా పబ్లిషర్స్, హైరోడ్డు,చిత్తూరు. వెల: రు 0.75 లు

ఇదియొక చిన్న గేయసంపుటి. ఇందలి గేయములు బాలురకనువైనరీతిలో దేశభక్తిపూరితముగ వ్రాయబడినవి. ఏ యొక గేయమునకుగాని 'శీర్షిక' లేకపోవడం లోపంగానే కనిపిస్తుంది. పసిహృదయాలకు తగిన పాకంలో రచన సాగి "చందమామరావె! జాబిల్లిరావె! అందాలపాపాయి అడుగుట సీతోటి" వంటి గేయాలు లలితముగనున్నవి. మరి కొన్నిసూక్తులు చెప్పినట్లువ్రాశారు. "వీర నారీమణులు మన ఆదర్శమే" అనియు, "బుద్ధదేవునిగన్న భూమిరా మనది, రామకృష్ణునిగన్న రాజ్యమ్ము మనది" "గాంధితాతనుగన్న గడ్డరా మనది" వంటి మహాపురుషులగన్న భూమియని దేశభక్తిని హెచ్చరిస్తూ వ్రాశారు.

"ఆదర్శముగ బ్రతుకు
నడువుఁడో, గడువుఁడో"

వంటి పాటలు లేకపోలేదు. బాలురకు పాటలుగా పాడుకొనుటకు తగినట్లు గేయరచన కావించబడినది. 'జాబిల్లి' అంటే బాలురకు వేడుకేకదా మరి.

—సురభి నరసింహము.

కొత్త పత్రికలు

తారక: శ్రీ సిహెచ్. టి. రామారావు గారి సంపాదకత్వాన విజయవాడనుండి 'తారక' అను సినిమా మాసపత్రిక సంక్రాంతికి రాబోతున్నది. చిత్రపరిశ్రమలోను, వ్యాపారంలోను విశేషానుభవం గల వీరి ఆధ్వర్యంలో 'తారక' సినీపత్రికలోకంలో ధ్రువతారగావిలస్లిల్ల గలదను టకు సందేహంలేదు.

సౌందర్య: చేయితిరిగిన రచయిత, చిత్రరంగంద్వారా సుపరిచితుడు, సౌందర్యోపాసకుడు 'మహతి' 'సౌందర్య' పేరుతో మహిళాభ్యుదయ కాంక్షతో ఒక వారపు మాసపత్రికను వెలువరుస్తున్నారు. ప్రథమసంచిక జనవరి 1కి పాఠకుల చేతిలో వుండాలని 'మహతి' సంకల్పం. 'సౌందర్య'కు మా శుభాకాంక్షలు.

వీరవ్రతమ్

శ్రీ ముదివర్తి కొండమాచార్యులు

*

విశ్వాదర్శన వరణు లన్ని
విధిగా నాచరణ నుంచి
ప్రభుత కోటికనులద్రామి
వస్త్రుల గుట్టుగ ముగించి
గ అవుటతాకిడికి నోర్చు
కష్టతములు గట్టించుమ!

వసిండిపండు పొలముల నీ
శద్రముద్ర వేయించుమ!

ఆయుః పేటికల నిండుగ
హైమేష్టికలను చేర్చుము!

గాలియు దొరకుండ గేహ
కవాటములు మూయించుము!

శుక్రవారపూజకునకై
దొడ్డత వాకిలి తీయుము!

అర్థిపీడ పోకు నంచు
అంబరమునకు పఱుము!

పాడుప్రభుత పెట్టుబాధ
పడలేనని మొర లిడుము!

ఎట్టిని యేగాని జారి
యేడు లాయి పని యుంచుము!

ముద్రాష్ట్రముల కలమాన్నము
ముక్కుమునుఁగ తిన్నఁతేన్చుచు
క్షామదుకాలములు గట్టి
శాంతి నుంత కేపించుము!

క్షామకంపు లుద్యోగుల
సౌశీల్యము ఖండించుము!

కడుపులోన నానందము
కన్నుల క్లైన్యంబు తొలఁక
పగలమారి నటన చెన్నొ
పరుసగా ప్రదర్శించుము!

నంపుటీతి నవ్వుచు దవ్వుడు
జనుల పరుమ నదయాడుచు
చన చిచ్చిన ముప్పును నని
చతురిమతో వర్తించుము!

కరనహ్యసహోత్తివఁడగు
కార్తవీర్యునకు జోడై
సకలంబును నిజభుజ పంజరమున నుంచ బంధించుము!

పెండ్లిండ్లను లలితకళల
ప్రీతిమీర పోషించుము!
అభినవ భోజాది బిరుద
హారావళి ధరియించుము!

చదువు సాము లేకున్నను
సభాధ్యక్షతకు దూకుము!

చిటిముడి ముడి పిడికుండ
విమలకీర్తి కళ్ళాడెదు!

అనవరతము స్వకుటుంబము
నభ్యుదయమె కాంక్షించెదు!

ఇది స్వతంత్ర భరతభూమి
ఎత్తుమరల క్రొత్తజన్మ!
త్యాగరేఖ గాన్పింపము
దైవముగా నిను గొల్తుము!

ఉత్త ధర్మవాన్మిఖముల
ఊపిరితిత్తులకై చేటు
రిత్త పారువత్తైమునకు
మెత్తగ తలవంచ లోటు

నిదానమునకు తరుణము
నేఁడు వచ్చెనయ్య మిత్ర!
రక్షణనిధి కించు నుంగ
రమ్మునిచ్చి తృప్తిపడకు!

నిలువుదోపు లిచ్చె నాడు
నెలఁత యుంచు ముక్కుపుడక
దక్క నొసఁగి లోకమ్మును
దాణ వగచు పంచింపకు!

పరమర్షులు పతివ్రతలు
ప్రజలిగన్న త్యాగనిధులు
శూరవరులు పుట్టినట్టి
భారతవర్షమున బుట్టి
దేశముక్తి కొఱకై దృఢ
దీక్షఁ బూన వేమి రన్న?

పరతంత్రుల మగుట కన్న
ప్రాణమ్ములు తీపు లన్న?
స్వాతంత్ర్యముకన్న వేఱు
స్వర్గ మేది చెప్పరన్న?

కవులు నియుతమ్ము పాడ
నవకాశముఁ గూర్పు మన్న!
ప్రజలు నీకు బ్రహ్మరథము
పట్టఁగ పి లొసఁగు మన్న!

ఈవాఁడే వీరవ్రత
మింపు పూని మమ్ము నతవు!
అహితుల చెండాడుటకును
అడుగు వెనుకకే వేయము!

కాలగతిని నఖాసీను
కన ద్భరతజయపతాక
కనువించుగ నాటిగాని
కాలు వెనుకకే వేయము!

పంటలకు పట్టే చీడలు—తెగుళ్ళను

అమోఘముగా - మితవ్యయంతో సులభముగా నివారించుటకు

MICO

మైకోవారి చీడల—తెగుళ్లమందులను వాడండి

డి. డి. టి. బి. హెచ్. సి., ఎండ్రిన్, ఎండ్రిన్, ఆల్డ్రిన్, హెప్టాక్లర్ మలాథియాన్, తియోడాన్, రాగి మిశ్రమములు, గంధకములకు సంబంధించిన ఔషధప్రయోగాలకు ఈ క్రిందివారితో సంప్రదించండి

ది మైసూర్ ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ,

31-సి, నార్తువీచ్‌రోడ్ - మద్రాసు-1.

మాతృదేశరక్షణకు ప్రజల ముడుపులు

(5 వ పేజీతారువాయి)

21; పంచాయతీ సమితి సిబ్బంది 116; కె. ఆదినారాయణ 58; డి. వి. రమణారెడ్డి (ఎం. ఎల్. ఎ.) 150; వి. లక్ష్మణరావు 25; వి. కోటిరెడ్డి 58; యల్. చెన్నారెడ్డి 116; వి. ఓబులరెడ్డి 116; ఎజా. వెంకటయ్య 1.

యమ్. నాగేశ్వరరావు ఉంగరం; కె. శేషయ్య, ఉ. బాలయ్య, వి. వి. నరసమ్మ, యమ్. రంగనాయకులు, యమ్. వెంకటసుబ్బయ్య, వి. చినమల్లేశ్వరం, కె. ఆదినారాయణ, జ. సి. కోటిరెడ్డి, సి. హెచ్. సుబ్బరత్నమ్మ, యమ్. నాగేశ్వరమ్మ తలకొక ఉంగరం యిచ్చినారు. వై. అచ్చమ్మ ముక్కుపుడక; తక్కెలపాడు బాలానందం సంఘం ఒక వెండికప్పు, వెండిగిన్నె విరాళంగా యిచ్చారు.

టి. వి. పలమారెడ్డి (సమితిఅధ్యక్షులు) 116; పంచాయతీసమితి సిబ్బంది (రెండవసారి) 116; ఉదయగిరి ఉపాధ్యాయ సంఘము 40; దుత్తలూరు ఉపాధ్యాయ సంఘం 44; వి. చెంచయ్యగారి వసూళ్లు 28-75; గోను మొహిదీన్ 20; ఎ. మస్తానయ్య 11; ఎస్. కోటిరెడ్డి పి. వి. సుబ్బారెడ్డి టి. చినరామయ్య, వి. వెంకటరెడ్డి, సి. హెచ్. శంకరయ్య, ఎజా. చెన్నకేశవరెడ్డి, డి. పెదతిమ్మయ్య, టి. పెదపుల్లారెడ్డి, డి. సుబ్బారెడ్డి, వి. సుబ్బారెడ్డి, కె. కొండారెడ్డి తలా 10 రూపాయలు; ఎం. ఓబులరెడ్డి 7, పి. ఓబయ్య, డి. కొండారెడ్డి, ఆర్. కోటిరెడ్డి, డి. చంద్రయ్య తలా 10 రూ.; టి. వెంకటాద్రమయ్య, ఎస్. కె. పరీదుసాహెబు తలాఒక 5 రూ. ఓ. కె. రామయ్య 6; కమ్మవారిపాళెం ప్రాథమిక

పెద్ద మొత్తాలు

రక్షణనిధికి జిల్లాలో ఈ క్రింది పెద్దమొత్తాలు వచ్చాయి.

శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి	రూ 10,000 లు
శ్రీ రేబాల లక్ష్మినరసారెడ్డి	రూ 10,000 లు
(వీరిది మరొక 10,000 వాగ్దానం గూడా వున్నది)	
చి॥ తిక్కవరపు ప్రదీప్‌కుమార్‌రెడ్డి	రూ 3,750 లు
చి॥ తిక్కవరపు ప్రద్యుమ్న కుమార్‌రెడ్డి	రూ 3,750 లు.

సుబ్రహ్మణ్యం (బింగినపల్లె) 301—మొత్తం రూ. 3,524 లు.

కొండాపి సమితి

సమితి అధ్యక్షులు, సభ్యులు 600; వి. పి. ఆర్. చౌదరి (సమితిఅధ్యక్షులు) 516; యజా. కోటయ్యచౌదరి (సమితి ఉపాధ్యక్షుడు), రావెళ్ళ వెంకయ్య (కొండపి), కె. బాలయ్య (వెన్నూరు), యం. కృష్ణారెడ్డి (జరుగుమల్లి), కె. చంచయ్య (వెన్నూరు), ఎ. రామలింగారెడ్డి (పాకల) -తలా 116; కె. వీరాస్వామి (బోడవరం), వి. ఆదిరెడ్డి (కోరుడువ్వలపాడు)-చెరి 50; యం. సుబ్బరామయ్య (తంగెళ్ళ) 20; కె. చెంచిరెడ్డి (కుమడు), కె. సింగయ్య (నందనవనం)-చెరి 25; శ్రీమతి యం. శంకరమ్మ (గ్రామసేవిక) 5; పి. వెంకారెడ్డి (పాకల) 100—మొత్తం రూ. 2055.

పూనూరు వెంకారెడ్డి, శ్రీమతి కె. రత్నమ్మ (నేతివారిపాళెం) చెరి ఒక ఉంగరం; కుమారి వనజ (బి. డి. ఓ. కుమార్తె) చెవి రింగులు; గ్రామసేవిక శ్రీమతి ఎల్. సీతారామమ్మ ఒక వెండికప్పుగూడా రక్షణనిధికి బహూకరించారు.

వరికుంటపాడు సమితి

రక్షణసంఘ ప్రథమ సమావేశం 18 తేది సమితిఅధ్యక్షుడు శ్రీ చనెంకుల నరసింహంగారి అధ్యక్షతన జరిగింది. కలెక్టరు శ్రీ రాజగోపాల్ చైనాదురాక్రమణ దేశాభివృద్ధికి పెద్ద దెబ్బంటూ, రక్షణనిధి విరాళాలకు విజ్ఞప్తి చేసారు. శ్రీ నరసింహం రక్షణకృషిలో తమ సంపూర్ణ సహాయ సహకారాలుండగలవని సమితి ప్రజలందరి పక్షంగా హామీయిస్తూ, ప్రజలు రక్తదానానికిగూడా ముందుకువస్తున్నారని చెప్పారు. పరిషత్తుఅధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ తాము రక్షణనిధి సేకరణకృషిలో జిల్లాలోని పెక్కుసమితులు వర్యటించామని, కాని నరసింహం వలె తమప్రాంతం ప్రజలందరితరపునా హామీయివ్వడం జరగలేదంటూ, దానికి శ్రీ నరసింహాన్ని అభినందించారు. శ్రీ వి. ఆర్. అంజనేయులు గ్రామస్థాయిలోగూడా రక్షణసంఘాలుండాలన్నారు. శ్రీ గొట్టిగుండాల నాగయ్యగారుగూడా మాట్లాడారు.

సభలో కలెక్టరు, పరిషత్తుఛేర్మెన్లు వేసిన మాలలను సమితి వుపాధ్యక్షుడు శ్రీ వీరారెడ్డి రూ 101 లకు కొన్నారు.

సభలో ఈక్రింది విరాళాలు వసూలయినవి.

శ్రోవగుంట్ల యూసుఫ్ బాషాపీర్ సాహెబు 116; పి. నరసయ్య 100; ఎ. చలమయ్య, కె. అంకయ్యనాయుడు, ఆర్. శ్రీరాములురాజా, టి. సుబ్బరాయుడు, టి. చెంచయ్య తలా రూ. 10; ఎ. రోశయ్య 10-11; కాకొల్లువారిపల్లె విద్యార్థులు 11; ఎస్. వి. నర్సయ్య, ఎస్. అంజయ్య చెరిఒక ఉంగరము; ఎల్. నర్సమ్మ ఉంగరము, సమితిసిబ్బంది ఒకరోజుజీతము, సమితి సభ్యుల బత్తాలుకలసి 147; సీతారాంపురం

విద్యార్థి టి. వి. అశోక్‌కుమార్‌గాంధి 10-50 (ఈ చిరంజీవి యుద్ధంపూర్తి అయ్యేవరకు రోజుకి 5 న. పై. వంతున ఇస్తానని ప్రకటించారు. సి. హెచ్. మల్లికార్జునరావు ప్రతినెల జీతంలోరు 20 లు ఇస్తానని వాగ్దానం చేశారు.

ఆత్మకూరు సమితి

ఆత్మకూరు సమితి అధ్యక్షులు, తహసిల్దారు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు కలిసి వసూలుచేసిన విరాళాల వివరం:-

కరటంపాడు:- వేమన పాపయ్యనాయుడు రు. 2000 లు, ఒక బంగారు ఉంగరము; వి. శంకరయ్య 116; వి. రంగయ్య 116; టి. పిచ్చయ్య 58; వి. పెదశంకరయ్య 25; వి. సుబ్బారావు 40; జి. రంగయ్యనాయుడు 25; యమ్. పిచ్చయ్య 40; వి. వీరభద్రయ్య, వి. బ్రహ్మయ్య, వి. పెంచలయ్య, ఎజా. నరసయ్య తలా రూ. 10; ఎం. పిచ్చయ్య 40; వి. వెంకయ్య 10; యజా. వెంకయ్య 15; యజా. రామయ్య 40; జి. పాపయ్య 15; యమ్. రామచంద్రయ్య 10; యం. రోశయ్య 40; ఎం. ఓక్కయ్య 20; కె. చంద్రయ్య 10; జి. వెంకటాద్రమయ్య 16; ఎం. వెంకయ్య 25; జి. శేషయ్య 25; టి. రోశయ్య 10; టి. రామయ్య 10; టి. సుందరయ్య 16; ఎం. రామయ్య 10; వై. సుబ్బరాయుడు 10; చిన్న మునుస్వామి 40; చిన్న సుబ్బరామయ్య 40; పి. బసవయ్య 40; రాజాలక్ష్మయ్య 10; పి. బుజ్జయ్య 25; పి. పిచ్చయ్య 20, టి. చిన్నయ్య 20; పి. కొండయ్య 10; జి. వి. సుబ్బయ్య 10; షేక్ ఖాజారంతుల్లా 25; పి. బసవయ్య 5; మల్నేడు ఒక్కయ్య 3.

మహిమలూరు:- డి. వి. రాఘవరెడ్డి 300; సి. హెచ్. పెద్దమస్తానారెడ్డి 150; జి. రామలింగారెడ్డి 30; వి. రామయ్య, ఎ. పట్టాభిరామయ్య, ఎ. సుబ్బయ్య, టి. వి. నరసయ్య తలా రు. 25; బి. శంకరరెడ్డి 20.

రాకర్లపాడు:- కె. వరదయ్యనాయుడు 58, యం. వి. సుబ్బారావు 58, చిట్టేటి వరదయ్య 58, చిట్టేటి నర్సయ్య 20, టి. చెంచయ్య 15, పి. సుబ్బరత్నం 15; జి. వి. సుబ్బయ్య, టి. రామయ్య, ఎస్. వెంకటస్వామి, డి. పెదమాలకొండయ్య, డి. చినమాలకొండయ్య, తలా రూ. 10 లు.

యం. రామానాయుడు (బమ్మవరము) 58, ఎం. వెంకటసుబ్బారెడ్డి (వందిపాడు) 58.

కొలగట్ల:- పి. వి. సుబ్బారెడ్డి 1000, సి. వి. కృష్ణారెడ్డి 400, కె. బలరామిరెడ్డి 200.

నావలిఎడవల్లి:- దుగ్గి కొండయ్యశెట్టి, అయితా వెంకయ్య తలా 3 గ్రాముల బంగారం; దుగ్గి సీతయ్య రూ 30 లు, దుగ్గి రమణయ్య 30, పి. వీరాస్వామి 10, ఎం. సుబ్బయ్య 25, కె. వెంకటయ్య 10, డి. బాలలక్ష్మిజ 20, పాకాలవిద్యార్థి పాత వెండిరూపాయి 1.

హసనాపురం:- కె. కోదండరామయ్య రూ. 58, పి. సుబ్బరాయుడు, పి. పెదనరసయ్య, సి. హెచ్. కొండారెడ్డి తలా రూ 15, పి. పెంచలరెడ్డి 10.

అనుమసముద్రంపేట:- యస్. వి. పెదమాల్లశెట్టి రూ 58; యస్. పెదమాల్లశెట్టి, ఆర్. సుబ్బయ్యశెట్టి, వై. వెంకటసుబ్బయ్య తలా రూ 30 లు; పి. గుమ్మయ్య 25, వి. బ్రహ్మయ్య 20.

వెంకటాచలం సమితి

రక్షణసంఘ ప్రథమసమావేశం కలెక్టరు శ్రీ రాజగోపాల్ అధ్యక్షతన 19 తేది జరిగింది. పరిషత్తు అధ్యక్షుడు శ్రీ చంద్ర

—రొకవ 10. వ పేజీలో



అమెరికా రాయబారి ఆచార్య గాల్‌బ్రెయిత్ ఈమధ్య తేజ్‌పూరుకుపోయి చేపాలో భారతసైనికులను; ఆఫీసర్లను కలుసుకున్నారు. బ్రిగేడియర్ జనరల్ జాన్ కెల్లీ ఆనే అమెరికా సైనికాధికారితో కలిసి గాల్‌బ్రెయిత్ ఒక ఫీల్డు గన్ను పరీక్షించడం పైచిత్రంలో చూడవచ్చు.

పి. రామబ్రహ్మంగారు విరాళంగా యిచ్చిన చేతిగడియారాన్ని వేలం వేయగా రూ. 75 వచ్చినది. జి. వెంకటేశ్వర్లుగారు యిచ్చిన చేతిగడియారం వేలము వేయగా రూ. 50 లు వచ్చినది.

కందుకూరు రెవిన్యూడివిజనల్ ఆఫీసరువారికి వేసిన పూలమాలను వేలం వేయగా జాల్దారు పంచాయతీ సమితి సిబ్బందివారు రూ 200 లకు కొన్నారు.

ఉదయగిరి సమితి

గణపం కృష్ణారెడ్డి ఒకఉంగరము; టి. చెంచురామానాయుడు, వి. సి. కృష్ణారెడ్డి, కె. వెంకటరెడ్డి, వై. నారాయణరావు, ఎం. మాచర్లయ్య, మహమ్మద్ దావద్‌సాహెబ్, ఆర్. వెంకటరెడ్డి, పి. రామచంద్రారెడ్డి, రెడ్లారి వెరటమ్మ, ఎం. ఓబులరెడ్డి తలా ఒక ఉంగరము విరాళంగా యిచ్చినారు. కుమారి సుశీలమ్మ చెవికమ్మలు, జి. వెంకటాద్రమయ్య తనచేతిగడియారము బహూకరించారు.

పాఠశాల విద్యార్థులు 2; పి. రవిశంకర్ 25; బి. చినవెంకటరెడ్డి 10; శ్రీరాంలక్ష్మమ్మ వసూలు 12 రూ.; ఉదయగిరి జిల్లాపరిషత్ హైస్కూలువారి విరాళం రూ. 985-87; వింజమూరులో జి. వెంకటాద్రినాయుడు, ఎస్. పేరారెడ్డి, ఎస్. అమ్మిరెడ్డి, పి. నరసారెడ్డి, ఎస్. రామపులరెడ్డి, ఎస్. సుబ్బన్నరెడ్డి, జి. రాఘవరెడ్డి, టి. కోటారెడ్డి, బి. చెన్నారెడ్డి, డి. కృష్ణారెడ్డి తలాఒకఉంగరం విరాళంగాఇచ్చారు.

గుడ్లూరు బ్లాకు

శ్రీ లింగారెడ్డి రామకృష్ణారెడ్డి 1116; పద్మిపల్లునుసింగయ్య 816; యం. ఆదినారాయణరెడ్డి (మాచవరం) 516; జి. చెన్నపనాయుడు (వెంకంపేట) 301; దామా శ్రీరాములు (గుడ్లూరు) 201; వి. రంగరాజా (చెముడుపాడు) 116; బొక్కా సుబ్బయ్య (నాయుడుపాళెం) 16; పి. శ్రీరాములు (పెద్దపవని) 116; జి. కోటయ్య (పెద్దపవని) 25; కొమ్మన

అన్నిరకాల
ఫోటోలకు
ఎతిరాజ్ స్టూడియో
(టవునుహాలు ఎదురు)
నెల్లూరు

స్థాపితం : 1920.
రెడ్డి అండ్ కో.,
(రిజిష్టర్డు)
గోపాలపురం. (తూ. గో జిల్లా)
బొల్లి - కుష్ఠు - మూత్ర
వ్యాధులు సమస్త చర్మవ్యాధు
లకు ప్రత్యేక చికిత్స.
శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు
లభించును. కేటలాగు, సలహాఉచితం.
బ్రాంచి : కాపులవీధి - నెల్లూరు.

బోడవరం డి॥ ము॥ కోర్టులో

O.S. 127 of 61. E.P. 708 of 62

కరిబొంతల వెంకటసత్యనారాయణమూర్తి —వాది-(డి. హో.)

కరిబొంతల సూర్యారావు వగైరాలు —ప్రతివాదులు.

పై నెంబరు డిక్రీబాకీ వసూలునిమిత్తం బోడవరం తా॥ కింటాదభరి సంతపాళెం గ్రామములో వున్నటువంటిన్ని రామన్న చెర్వు సిరుపారేవట్లం సర్వే నెం సి/3 (3/సి) రులో చేరివుంటున్న 1-వ ప్రతివాదికి పూర్తిహక్కుగల యకరం 1-25 స్లు వర్మితిగల భూమి 23-1-63 తేది పగలు 11 గం॥ లగాయతు సా॥ 5 గం॥ వరకు పై కోర్టు వారివలన వేలము వేయబడును. అన్నివివరములు వాదివకీలుగారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును. బాకీ మొత్తం లేదు. కోర్టువారి మదింపు రూ. 1250/- లు.

— తెన్నేటి అప్పలనరసింహ్మం, వాదివకీలు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No 167 of 1962.

జలుమూడి పిచ్చిరెడ్డి —వాది.

చిరిగ వెంకటరెడ్డి —ప్రతివాది.

ప్రతివాదికి ఇందువల్ల తెలియచేయునది యేమనగా:- పై నెంబరుగల దావా ప్రతివాదికి నోటీసు నిమిత్తం 7-1-1963 తేదికి వాయిదా వేసివున్నారు. ఆక్షేపణలున్న యెడల వాయిదానాడు పగలు 10 గం॥కు పై కోర్టువారి యెదుట హాజరై తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షముగవిచారించి తీర్మానించబడునని తెలుపడమైనది.

—యజా పాండురంగారావు, వాదిఅడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P 32 of 62, O. S 328 of 49.

The Premier Bank of India Ltd, Nellore, represented by the Liquidators : C. Ramakrishna and another (1) యం. వి. నారాయణస్వామిఅయ్యర్ (2) ఆర్. శివమణి (3) యం. వి. సుబ్రహ్మణ్యంఅయ్యర్‌గార్లు ... —వాదులు.

(1) యం. వి. నారాయణస్వామిఅయ్యర్ వగైరాలు ... —ప్రతివాదులు.

సదరు నెంబరులో వాదులు మీ వగైరాలమీద వారంటు అమలుకోరి దరఖాస్తు దాఖలు చేసుకున్నందుకు మీకు నోటీసు నిమిత్తము 5-1-1963 తేదికి వాయిదా వేయబడియున్నది. సదరు విషయమై మీ ఆక్షేపణలు వాయిదారోజు పగలు 10-30 గంటలకు పై కోర్టుకు హాజరై తెల్పుకొనేది. లేనియెడల మీ పరోక్షమునందు తీర్మానింపబడునని రూఢిగా తెలుసుకొనేది.

—కె. శంకరం, వాదుల తరపు అడ్వొకేటు.

మనవాళ్ళు

మద్యనిషేధం

ఉండాలె!

మద్యపానాన్ని నిషేధించటంవల్ల కార్మికులు, పీడితప్రజలు కడుపునిండా తినగలుగుతున్నారు. పంపు, ప్రభుత్వం నిషేధించిన మద్యాన్ని ఎలాగో కష్టపడి మరలి పోవటానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మద్యపాననిషేధచట్టాన్ని పూర్తిగా ఉపసంహరించి, త్రాగుడుతనాన్ని ప్రోత్సహించినట్లయిన పీడిత ప్రజల అగచాట్లకు లెక్కవుండదు. అందువల్ల ప్రభుత్వం మద్యపాననిషేధచట్టాన్ని పీడిత ప్రజల శ్రేయస్సు దృష్ట్యా రద్దుచేయకూడదని విన్నవిస్తున్నాను.

వెల్లూరు. —కారంశెట్టి వెంకటరంగయ్యశెట్టి.

• • •

ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, చట్టాన్ని అమలుపరచటంలో ప్రభుత్వం బిజీగా వుంటుందని చెబుతూ, మద్యపాననిషేధచట్టాన్ని రద్దుపరచమని దాదాపు అందరూ అంటున్నారు. మహాత్ముని సంకల్పసిద్ధికి నిదర్శనమైన మద్యపాననిషేధము, ప్రజాశ్రేయస్సుదృష్ట్యా ఎంతో అవసరము. అరాజకప్రియులు ఒత్తిడికి లొంగక, ప్రభుత్వం మద్యంసేవించేవారిని, అమ్మేవారిని కఠినంగా శిక్షించి, మనజాతిని నైతికంగా అదర్శవంతంగా తీర్చిదిద్దమని అభ్యర్థించుచున్నాను.

—శ్రీకొలను దశరథరామిరెడ్డి.

పోవాలె!

మద్యపానాన్ని నిషేధించకపూర్వం నూటికి పైబైమంది త్రాగేవారుండేవి, చట్టం ద్వారా నిషేధించినతరువాత మూడికి తొంబై ఐదుమంది త్రాగుతున్నారు. సారాయి బట్టీలు కుటీరపరిశ్రమలై వెలిసాయి. మద్యపాననిషేధముపలన సుమారు 100 కోట్ల రూపాయల ఆదాయము, 1 కోటి గీతకార్మికులకుగల వృత్తి పోయినవి. వీటి వేగ రక్షణ అభివృద్ధిదృష్ట్యా అన్నివర్గాలవారు మద్యపాననిషేధ చట్టాన్ని రద్దుచేయమని కోరుతున్నకారణం, ప్రతిపక్షప్రభుత్వం ప్రభుత్వం అంగీకరించి రద్దుచేయటంకంటే తిగా కోరుతున్నాను.

గూడూరు. —కె. వెంకటసుబ్బయ్య.

రక్షణ నిధి

(9-వ పేజీతరువాయి)

శేఖరరెడ్డి, కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం, నెల్లూరు ఆర్. డి. ఓ. శ్రీ బగరేశ్, బాసిల్లారు శ్రీ ఆర్. కృష్ణమూర్తి ప్రభృతులు పాల్గొన్నారు.

శ్రీ చంద్రశేఖరరెడ్డి చైనా ఆక్రమాన్ని ప్రజలు పూర్తిగా ఖండించాలన్నారు. సమితి అధ్యక్షులు శ్రీ కాయిరెడ్డి జగదీశ్వర రామిరెడ్డి రక్షణనిధి ఎకరాకు ఇంతని నిర్బంధంగా వసూలుచేయాలని సూచించారు. ప్రస్తుతం ధనికులు ఆభరణములకు కావడంలేదని, మధ్యతరగతివారే ఎక్కువగా యిస్తున్నారని చెప్పారు. శ్రీ శ్రీనివాసులురెడ్డి, శ్రీ హరిశ్చంద్రారెడ్డి, శ్రీ వెల్లంటి గోపాలకృష్ణారెడ్డి ప్రభృతులుగూడా మాట్లాడారు.

కలెక్టరు శ్రీ రాజగోపాల్ మాట్లాడుతూ ధనికులు విరాళాలివ్వలేదనడం పరిగాదని, ఇవ్వవలసినంతలో యివ్వలేదని, స్వతంత్ర భారతదేశంలో రక్షణనిధికి నిర్బంధం వుండవలసిన అవసరం లేదేమోనని తాను భావిస్తున్నానని, అవసరమనుకుంటే ప్రభుత్వం నిర్బంధవర్తి అవలంబించి వసూలుచేస్తుందని చెప్పారు.

రక్షణనిధికి సమావేశంలో శ్రీ కంచర్ల వెంకటసుబ్బానాయుడు (వి. ఎం. తిక్కవరప్పాడు) రూ 200 లు; శ్రీ చల్లా రామసుబ్బారెడ్డి (బెర్లోపల్లి) ఒక బంగారు వుంగరము, రూ 100 లు యిచ్చారు. ఇంకా ఎందరో వాగ్దానాలు చేసారు.

పాఠశాలలు

నాన్ రాజా పాఠశాల సంస్కృత హైస్కూలు వుపాధ్యాయులు 58-75, విద్యార్థులు 184-80-మొత్తం రూ 243-05.

సింగరాయకొండ హైస్కూలు మొదటి సారి రూ.455-80; రెండవసారి ఉపాధ్యాయులు 84-50.

లింగసముద్రం హైస్కూలు విద్యార్థులు రూ 124-49, వుపాధ్యాయులు రూ 30-55 లు-

వెంకటాద్రి గవర్నమెంటు సీనియర్ బేసిక్ మాడల్ స్కూలు బాలబాలికలు రూ. 15-50 లు-

పామిలిహైస్కూలు ఉపాధ్యాయులు ఒకరోజుజీతం, పూర్వవిద్యార్థిసంఘం రు. 191 కలసి మొత్తం రూ. 376 లు-

పైడాపురం జిల్లాపరిషత్ హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు రూ 102-50, ఉపాధ్యాయులు 15, స్పెషల్ ఫీజులనుండి 400-36-మొత్తంరు.517-86.

కేసంబపాడు ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయులు మేనేజిమెంటు (రెండవదఫా) రూ. 86 లు

జనమడుగు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, మేనేజిమెంటు రు. 45.

సంగం జిల్లాపరిషత్ హైస్కూలు ఉపాధ్యాయులు మొదటిదఫా 42-03, రెండవదఫా రూ 105 లు.

వాకాటివారిపాళెం ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయులు,విద్యార్థులు రూ 30-67లు.

కావలిహైస్కూలువిద్యార్థులురు440-50, ఉపాధ్యాయులు ఒకరిదినం జీతం 219-50

దగదర్తి ఉపాధ్యాయులు రూ. 75, వి. వెంకట్రామయ్య 10 యిచ్చారు. డి. ఇ. ఓ. గారి వూంహాల వేలంపాటగా రూ 10 లను ఎ. రమణయ్య కొన్నారు.

అల్లూరు హయ్యర్ సెకండరీస్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులు కలసి ఇంత వరకూ రూ.3331లు వేరక్షణనిధికి విరాళంగా ఇచ్చారు. ప్రత్యేకోపాధ్యాయులు రూ .5 లు, సంస్కృతపండితుడు ఒకరోజు జీతము ప్రతినెల ఇవ్వ వాగ్దానం చేసినారు.

శ్రీ కస్తూరిదేవి విద్యాలయం రూ 900 లు

వెల్లూరు శ్రీ కస్తూరిదేవి విద్యాలయం 13 వేది వరకు రూ 911-45 లు రక్షణనిధికి సమర్పించింది.తరగతులవారీ వివరం-1 ఫారం రూ 35; 2 వ ఫారం రూ 4, 3వ ఫారం రూ75; 4వ ఫారం రూ135-50; 5 వ ఫారం రూ 142; 6 వ ఫారం రూ230; 7 వ ఫారం రూ 112 లు.

7 వ ఫారం విద్యార్థుల నృత్యప్రదర్శనంద్వారా రూ 71-46; వలపోరాల ద్వారా రూ. 30-49; ఉపాధ్యాయుల ఒకరోజు వేతనం రూ 76 లు కూడా చేకూరాయి.

ఇ. వి. ఓ. ఎం. డి. ఖాసిం అక్తారి, వి. మంజుల, ఎం. సౌజన్య తలా ఒక వుంగరం; ఎం. గిరిజ, వి. శారదాదేవి చెరింగులు; వి. కస్తూరి ఒకగాజు వేసి రక్షణనిధికి బహూకరించారు.

వెంకటగిరి తాలూకా

మేనకూరు గ్రామంలో సమితి ప్రాథమిక పాఠశాల భవనమునకు, గ్రామీణ వైద్యశాల భవనమునకు నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎమ్. వి. రాజగోపాల్ ప్రారంభోత్సవం జేసారు. రెండు పెండిక తైరలను కలెక్టరు చేలంపేసుగా రూ. 232 లు. వచ్చినది. మేనకూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ పి. గురునాధం రక్షణనిధికి బంగారు వుంగరం ఇచ్చినారు. నగరు నెల్లూరుజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ పాదిలేటి వెంకటస్వామిరెడ్డి, శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఉపన్యసించారు.

ఉచిత ప్రదర్శనాలు

దర్శిసమితి ఉద్యోగ్యుండం రక్షణనిధి సహాయార్థం ఈనెల్లో కురిచేడులో "భక్త రాజ్యవతనం" అనుడ్రామాను ప్రదర్శించుటకు సన్నాహాలు చేస్తున్నారు.

• • •

తోటవల్లిగూడూరుసమితిలోనిసురుకూరు క్రైస్తవ్ డ్రమెటిక్ ఆసోసియేషన్ వారు వలయువారికి ఉచితనాటక ప్రదర్శనలు రక్షణనిధి సహాయార్థం ఇవ్వనిశ్చయించారు. కావలసినవారు ఇ. తిరుమెంగయ్య, ఆర్గనైజర్ బి. ఎస్. ఎన్., సురుకూరు పోస్టు, నెల్లూరుతాలూకా, వారితో సంప్రతించండి.

గ్రామాధికారులు

కందుకూరుతాలూకా గ్రామాధికారులు, సాకర్డు కలసి రూ 299-86 లు ఇచ్చారు. వచ్చవ కరణం రూ 2 లు, రాచెర్యువాలు పాశెం కరణంలలో ఒకరోజుజీతం, నందనవనం కరణం జరుగుమల్లి ఆదిసన్ దార్థవల్లవచ్చు జీతంలో నగము ప్రతినెలా రక్షణనిధికిచ్చుటకు వాగ్దానంచేసారు.

కోవూరుతాలూకా కొత్తవంగల్లు మునసబు శ్రీ దొంతి జాలయ్య తనజీతంలో నగం ప్రతినెలా రక్షణనిధికిచ్చుటకు నిర్ణయించుకున్నారు.

ఎల్. ఐ. సి. ఉద్యోగులు

లైఫ్‌ఇన్సూరెన్సు కార్పొరేషన్ నెల్లూరు బ్రాంచి వుద్యోగులు, ఆఫీసర్లు, పీజంట్లు, డాక్టర్లుకలసి రక్షణనిధికి రూ 748-40 లు యిచ్చారు. వీరు యింకా సేకరిస్తున్నారు.

• • •

కనిగిరితాలూకా జీవితబీమా సిబ్బంది బాలకాలంక్రితమే శ్రీ వివ్వగుంట వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన సమావేశమై, చైనాదురాక్రమణను ఖండిస్తూ తీర్మానించింది. డాక్టరు వి. యం. భాస్కరరావు, నగరకంటి బసవయ్య, పి. వి. కొండయ్య, సిలిశెట్టి వెంచయ్య, వై. సంగయ్యగారులు వుపన్యసించారు.

సమావేశంలో అప్పటికప్పుడే శ్రీ వెంకటేశ్వరరావు ఒకనెలజీతం బంగారాన్నిస్తూ, ప్రతినెలా తనకువచ్చు ఎల్. ఐ. సి. ను రక్షణనిధికిచ్చుటకు ప్రకటించారు. శ్రీ బసవయ్య ½ తులం బంగారువుంగరము, పదిరూపాయలు సమర్పించారు. ఇంకా సిలిశెట్టి వెంచయ్య, విశ్వబాహుని వెంకటకొండయ్య, గుసుపూడి అంజనేయులు, దేవకి బాలకృష్ణమూర్తి, వేలూరు వెంకటేశ్వర్లు, పి. రామసుబ్బారెడ్డి, డా వి. యం. భాస్కరరావు, మూడాల అభ్యుదయాయుణ గారలు తలా రూ 10 లు; యేబ్బారు నంగయ్య, చిరుపాటి లక్ష్మయ్య, యస్. పి. రవుఫ్, షేక్ కాశింసా, సిలిశెట్టి వెంచయ్య, బివ్వగుంట సుబ్బారావుగారలు తలా రూ 5 లవంతున రక్షణనిధికి సహాయపడ్డారు.

— —

** పల్లెలు **

(5 వ పేజీతరువాయి)

నూళ్లూరుపేట వార్తలు

ఎరువుల పంపకంలో తాలూకా వ్యవసాయ శాఖలో పెద్ద కుంభకోణమేదో జరిగిందనే అనుమానంపై, జిల్లా వ్యవసాయ శాఖాధికారులు 19 వేది యిద్దరిపన్ని, 20, 21 వేదులలో విచారణలు, కార్యాల



16 వేది కార్లపూడి ప్రాథమిక పాఠశాల భవన ప్రారంభోత్సవ సందర్భంలో ఆహూతులకు స్వాగతమిస్తున్న సోంపల్లిగూడూరు సమితి అధ్యక్షులు, భవనదాత శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డి. వేదికమీద శ్రీ వంగల్లు కోదండరామిరెడ్డి, కావలిసభ్యులు శ్రీ కేసాల దశరథరామిరెడ్డి, కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ ప్రభృతులు కలరు.

కనిచిత విచారణనంచర్యంలో సమితి అధ్యక్షులు శ్రీ వై. రామకృష్ణారెడ్డి ఎరువులవంపకంలో రైతులకు జరిగిన అన్యాయాన్నిగూర్చి ప్రాథమికంగా తెల్పినారనిగూడా తెలుస్తున్నది. జిల్లా అధికారులు పునఃవిచారణ జరుపగలరని తెలుస్తున్నది.

• • •

ఈ కాలాకాలో చేపేక సాపైటీలు జప్పుడు రెండుమాత్రమే వున్నవి. అందులో ఒకటి అండగుండాలలోను, ఇంకొకటి ఇరకంలోను వున్నవి. రాష్ట్రచేనేత సాపైటీ ఎన్నిక సందర్భంలో, అండగుండాల అధ్యక్షుణ్ణి తీసుకొనివచ్చి విజయవాడకు పంపుటకుగాను, ఒక స్థానిక ఉపనాయకుడు సమితి జీపును తీసుకొని అండగుండాలకుపోయి, అప్పటినుండి వరదయ్యపాళెంలో మరొక పనిజూపుకొని, నూళ్లూరుపేటకు చేరాడట. అంతేసమితకే మాత్రం సంబంధంలేని ఒక పనికొరకు, దాదాపు 50, 60 మైళ్ళదూరం, సమితి జీపు దుర్వినియోగం చేయబడిందన్నమాట. దేశం అత్యవసర పరిస్థితుల్లోవుండి, అన్ని విధాలా పొదుపుచేయాలని నాయకులు ప్రబోధిస్తుంటే, సమితులు ఈవిధంగా వ్యవహరించడం సహించరాని విషయం. ప్రభుత్వం ఇలాంటివాటిని అరికట్టవలెను.

• • •

సెప్టెంబరు 23వేది మన్నారుపోలూరు పాఠశాల సహాయార్థం 'బాలనాగమ్మ' ప్రదర్శింపబడి (అందులో డిప్యూటీ తాసిల్దారు శ్రీ జి. కోటయ్యగూడా ఒక నటుడు), అధికార్ల సహాయంతోగూడా బాగా పెద్ద మొత్తం సేకరించబడినట్లు వదంతి. కాని ఆ మొత్తం ఎంతైనదీ, అది స్కూలు కు ఏవిధంగా యివ్వబడింది వగైరా వివరాలు ప్రకటించమని ఎన్ని సార్లు కోరినా, తన్నిర్వాహకులు ఎందువల్లనో మౌనం వహిస్తున్నారు. దీనివల్ల ప్రజలలో అనవసర అపోహలకు అస్కారం కల్గించినవారవుతున్నారు. ఒక పబ్లిక్ కార్యానికి ధనం సేకరించినపుడు, దాని వివరాలు వెల్లడించడం వారి బాధ్యత. ఇప్పటికైనా వారినియమం పెడితే ప్రజలసంతోషిస్తారు.

—యాగంటి రామలింగం.

కలెక్టరు ఇంటర్వ్యూలు

కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ గారిని జనవరి 1, 2, 3 వేదులలో నెల్లూరులో వారి బంగళాపట్టగాని, ఆఫీసులోగాని యితరులెవరైనా కలసుకోవచ్చు. పిటీషన్లు మాత్రం ఆఫీసులోనే యివ్వాలట.

శ్రీ రాజగోపాల్ తనను కలసుకోవాలనుకునేవారికి ప్రతినెలా యీ అవకాశం కల్పిస్తున్నారు. కలెక్టరుస్థానాన్ని ప్రజలకు సన్నిహితంచేసే ఈ పద్ధతి ప్రశంసాస్పదమైన గుణమైనది, ప్రశంసనీయమైనది.

ఓటులాయపల్లె పిర్యాదు

అక్కమాంబపేటాలూకాలోని మా దుట్టు ప్రక్క గ్రామాలలో డి. డి. బి. వగైరాలు స్ప్రేచేసి, అంటువ్యాధులకు రక్షణ కల్పిస్తున్నారుగాని, ఎందువల్లనో మా గ్రామాన్ని మినహాయించారు. మా గ్రామాన్ని గూడా ఈస్కీమున్రిందచేర్చి మాకూ ఆరోగ్యవసతులు కల్పించవలసిందిగా కోరుతున్నాము. —వి. నరసయ్య.

క. బిట్రగుంట ఆక్రమణలు

పాశేరులో కొలతలు వేయడం పని పాటయినది. శ్మశానములు, తోపులు యిది వరకే ఆక్రమింపబడినవి. ఇప్పుడు గ్రామానికి అత్యవసరమైన,నిత్యావసరమైన డొంకలుగూడా ఆక్రమింపబడుతూ, వివాదాలతో కొట్లాటలు జరుగుతూ, గ్రామశాంతికి భంగకరంగా వుంటున్నది. అందువల్ల పరిస్థితులు విషమించకుండా ప్రభుత్వం జోక్యంకల్పించుకొని, డొంకలను నిర్ధారణచేసి, ఆక్రమణదార్లను తొలగించడం అవసరం. —బిమ్మిరి నరసింహారావు.

సినిమా ఆపరేటర్ కావాలి

"గూడూరు శ్రీ నరసింహ టాకీస్‌లో పనిచేయుటకు తగిన అర్హతగల ఒక సినిమా ఆపరేటరు కావలెను."

దరఖాస్తులు పోస్టుబాక్సు నె 8 రు గూడూరు

దిరుగుటాపాకు పంపగోరుచున్నాము.

—మేనేజరు.

ప్రకటన

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడమేమనగా:- నాకు నెల్లూరుటౌన్, కారకల మీది వార్డు నె 17 రు, ఇంటి నె 250 రుగల పెంకుటింట్లు గలదు. యీ ఇంటిలో పనిచేయుచున్న దాసమ్ముడు వసుపులేటి వినయపెంచలయ్య భార్య వసుపులేటి అదిలక్ష్మమ్మ కావరము వుండుటట్లు యేర్పాటు చేసియున్నాను. కాని ఇప్పుడు నామర్లు ఇతరుల దువ్వలపాలవల్ల యీయిల్లు అమ్మడలచినట్లున్నా, లేక అమ్మమానం పెట్టి ఇతరుల వల్ల అప్పతీసుకొనడలచినట్లున్నా తెలియవచ్చినది. ఆ యింటిని వరాధీనము చేయుటగాని, అమ్మమానంపెట్టి అప్పతీసికొనుటగాని ఆమెకు ఏలాటి హక్కులేదు. ఇదివరకే స్వయార్జితమైనఆస్తి. యీ యింటిపై ఎవరైనసరే అమ్మమానమంటకొని అప్పయిచ్చినసరి, లేక యీ యింటిని కొన్నసరి అట్టి కొనుగోలు గాని, అమ్మమానము గాని చెల్లనేరవు.

— వసుపులేటి పెంచలయ్య.

26-12-62. కారకమిది – నెల్లూరు.

నమ్మరాని నవచైనా

(4-వ పేజీ కొరవ)

లోనికి లాగుకొనిపోయి అర్ధరాత్రి అంతా తప్పుత్రాగి మైమరచిన వినోదాలలో తేలియాడుచుండిరి. గుజ్జుంలో దానుకొన్న ట్రాయిసైనికులు రాత్రిళ్లు మాతకెరుకొని వెలువలికివచ్చి కోటతలుపులు తీసి కాపుకొనియున్న తమ సైన్యానికి సైగలుచేసి రప్పించుకొనిరి. ప్రజాంతరములో జరిగిన ఘోరమైన యుద్ధంలో ట్రాయి తెలివిది. గ్రీసు ఓడిపోయినది. అప్పటినుండి అటువంటి మోసాలకు ట్రాజను గుజ్జాలనేపేరు చరిత్ర ప్రసిద్ధమైనది.

విరమణ కారణాలు

చీనా ఎత్తుగూఢ అబ్బిదే అసు వాదం ఒకటి. అంచే మనం యుద్ధప్రయత్నాలు మాని అమెరికా ఇంగ్లండుల సహకారాన్ని అపేక్షించకుండ యుద్ధంరాదనే భ్రమలో పడి అదమరిచినట్లోయిచే మరల చీనాదాడి తథ్యమని పిరివాదము. అందువల్ల ఈనెల రోజుల విరామాన్ని మనం అంగీకరించక యుద్ధంసాగించవలెనని పిరినలహా.అదార్య కృపలాని, జయప్రకాశ నారాయణ, రాజగోపాలాచారి, జనరల్ కరియప్ప వంటి అనుభవజ్ఞులు ఈ వంచకు చెందిన వారిలో ఉన్నారు. పిరిలో నేటి భారత రాజకీయ పిప్పుడైన అచార్యులవారు పునర్యుద్ధం వారం తిరక్కముందే వచ్చి నా రావద్దు వన్నారు. ఈ అంచనా కొంత తొందరపాటును మాచించినప్పటికి ఈ బంగారుశేడి మనలను ఇంకా పరాభవించుటకు, అమెరికా ఇంగ్లండులతో అయుద సంపాదనకు పూర్ణ ప్రయత్నాలు చేయకుండుటకు, వారికి మనకు ఆ కారణముచే మనస్పర్థలు పుటుకరిందుటకు, చీనావారు ఉదారులని ఐక్యరాజ్యాలోను ప్రపంచాలోను మన అమాయకపు ప్రజలకు తెలివిగల మనకమ్యూనిస్టులే బోధ చేస్తూ వంచించుటకు, 3 నెలల యుద్ధ ప్రయత్నంలో అలసిన వారి సేనలను విశ్రాంతికి తరలించి ఉత్సాహవంతులైన, రాబోయే అతిశీతకాలపు యుద్ధానికి అల వాటుపడిన, ఇకపైన జరుగబోయే నమ ప్రదేశ సమరానికి తరిపైన నవసైనికుల బలాలను మనపింది తరలించుటకు, పి ష్ యా లోని తోడి దేశాలకు చీనా "శాంతి" ఉద్దేశ్యములను ప్రకటించుకొనుటకు, హిమపాతర్వతము యిక్క పిశాల పంతమైన పిపుపైన ఇదిపరకే మీనుకొన్న రస్తాలను మరామత్తుచేసుకొని కొండల క్రిందకిమాడ మేనుకొనుటకు, రాబోయేరెండవదశ యుద్ధానికి అత్యవసరమైన విమానాశ్రయాలను ఐయించిన కొండప్రాంతాలలో నిర్మించుకొనుటకు ఈ విరామము ఎంతైనా చీనాకు ఉపయోగపడగలదని పిరి అభిప్రాయాలు. దేవుని నిర్దయవల్ల మన దురదృష్టమువల్ల పలించినట్లయితే యిప్పటి యుద్ధవిరమణ నిజంగా ట్రాజడి గుజ్జమేనని నమ్మవలసియుంటుంది.

తోండిలా దుష్టప్రభుల యింకా చీనా సేనలు అడవులలోదాగి దూరువట్టుకొని ప్రేలాడుచున్నవి. వారు హెచ్చుగా పట్టు బడ్డయిండే లడక్ ప్రాంతంలో అంగుళ మైనా వదలిపెట్టనేలేదు. తన మంచపు కోడిని మాడేకాళ్లన్న చితండాన్ని లేశమం తైనా మార్చుకోలేదు.ఈలోగా చీనాసేనలు ఎచ్చటదాగియున్నది, ఎన్నిశిబిరాలనిర్మించుకొన్నది, ఎచ్చట నుండి క్రొత్తసేనలు రవాణాఅగుచున్నది కనుగొనుటకు విమానాలుతప్ప మరో ఉపాయములేదు. వారు ఆక్రమించిన కొండల్లోకి మన విమానాలు పోగూడదనేది వారు నిర్ణయించిన షరత్తు. పోదామా యుద్ధం ప్రజ్వరిల్లుతుందేమో; మానుదామా, శత్రుబలాబలాలను కనుక్కొ శేక చిక్కువడతామేమో అన్నచే మన సైన్యాధిపతుల నెదుర్కొంటున్న ప్రస్తుత గడ్డునమస్య.

మంచు యుద్ధాలు

ఇక మంచుకొండల్లోని యుద్ధాలను గురించి విచారిస్తాము. చరిత్రకు తెలిసినంత వరకు హిమాలయాలను 2300 సంవత్సరాలక్రిందట సురక్షితంగా దాటిన మొదటి సేన అశోకచక్రవర్తిది. తరువాత ప్రయత్నించి మార్గమధ్యంలో వార్తనుతెలిపే దిక్కుకూడ శేషుండా నశించింది. పిచ్చినక్లారు అని పేరుపడిన, ప్రపంచములో మొట్టమొదట తోలుబిళ్లల (కాకితాల కన్న మేలుఅని, కొరఅని) కరెన్సీని (మారకాన్ని) కనిపెట్టిన తుగ్లాకుచక్రవర్తి సేన. పిరిశవాలు యిప్పటికి చెక్కుచెదరకుండ మంచుగుహల్లో వున్నవని పరిశోధకులు కనుగొన్నారు. పొరంగజేబుయొక్క పిబదినంవత్సరాల పిరని రాజ్యకాంక్ష బిటెటువంక నాలుకను దాపిందికాని తెలిదిగలవాడైనందున అపగతస్థాకొంత వరకు, వర్షియా (నేటి ఇరాక్)తో తృప్తి పడి మేలుకొన్నాడు. అంగ్లేయులకాలంలో బలహీనమైన బిటెటు, అంతకన్న మంచం పట్టిన చీనా అయించదగినంత ప్రాముఖ్యతను పొందనేలేదు. హిమాలయాలనుదాటి హైందవసేనలు తమపైకిరాజేవన్న అప్పటి చీనావారినమ్మకము అనాదివలెనే నేటికి కూడ సార్థకమైనది.

హిమాలయ పొరపాటు

న్యూఢిల్లాండు హిలారీకి, డార్జిలింగు షెర్పాసింగుబోళ్వేకు; ఒకబిరెండు కాలు దార్లగుండ నెలపర్యంతం చమరీమృగాల వైన నరకులను ఇండియానుండి కొనిపోయి అధికలాభాలకు విక్రయించుకొను మనల్ని కాశ్మీరువర్తకులకు రష్యసాధ్యమైన పృథికి యితరులకు, అందులో ముఖ్యంగా వైనికులకు ఈ ప్రయాణం దుస్సాధ్యమనే నమ్మకం తనంచత్సరం సెప్టంబరు 8వ తేదివరకు (చీనాసేనలు ఒక్కుమ్మడిగా దురాక్రమణ ప్రారంభించినతేది) మనలను శనిపట్టినట్లుపట్టి వేధించింది. హైలాసపర్వ కానికి పోదలచినవారు, మేరువును ప్రదక్షిణం చేయదలచుకొన్నవారు, ఎవరెస్టును ఎక్కదలచుకొన్నవారు, బిటెటులో మన రాయబారివర్గంలో వున్న వారు పిడాది కొక్కసారి పోపూపుండడమే మనకు నడి హిమాలయాలతోవున్న వనిఅంకా. మేము సంచేశాన్నివ్రాసిన ఉజ్జయిని కాళిదాసుకు, స్వర్గారోహణవర్ణాన్ని రచించిన వ్యాసునికి ఈ పర్వతపరిచయము ఎంతవరకుండినదో మనకు తెలియదుకాని,ప్రక్కపాదపర్వతములలో 8 వేల 10 వేల అడుగులవరకు నిలువగల్గిన చలువకొండలు పిల్లాంగు (అన్నాం); డార్జిలింగు (బెంగాలు); వైనికాల్, మస్సూరి, దేహరాదూన్, చక్రాతా (ఉత్తరప్రదేశం); సిమ్లా, డాల్‌హౌసీ (పంజాబు); గుల్మార్గ్, పోనేమర్గ్ పిహాసార్థంబాయ్యే పెద్దమనుష్యులకు; గంగోత్రి, యమునోత్రి, బదరీనాథ్, బ్రహ్మకపాలం (ఉత్తరప్రదేశం); మానససరోవరం (బిటెటు) మూడవకాలుపైనడుపు నంసిస్థ వైన వయస్సుచెల్లినవారికి మరుపరాని మమ్మవతో కూడిన చిరపరిచయ ప్రదేశములే. దిగువకొండలనుదాటి వున్నత శిఖరములవంక నిక్కి మనం చూడకపోవడమే మనం గత 16 సంవత్సరాలలో చేసిన హిమాలయ పొరపాటు.

(సశేషం)

ఇతర జిల్లాలు

(4వ పేజీ కొరవ)

చీళారు.ఒకచంస్థగాపృతనం స్థాపకుని ఆశయంమీద, అందులోపనిచేసే దిగ్గంతవైన అధ్యాపకులమీద ఆధారపడని, అందులోని విద్యార్థులఅభ్యున్నతినిఆపేదాని గొప్పతనం ఆధారపడి వుంటుందని, కానిరజ తోత్సవనివేదికలో అలాంటి విశిష్టాంశం పిమిలేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆంధ్రలో వ్యవసాయ కళాశాలలకంటే, పశువైద్య కళాశాలల పలికాకే పాపంటు న్నవంటూ, ఆంధ్ర లయోలా కాలేజిలో నూటికి 95 మంది పుత్తిర్లులకాగా, అనంతపురం కాజమంత్రి కళాశాలలలో అధికతం ఎందుకు లేదూ? అని ప్రశ్నించారు. అంచే ముఖ్యమంత్రి ఈవర్గాన్ని పరోక్షంగావిజయవాడకళాశాలకుగూడా వర్తిస్తుందవ్నమాట. కళాశాలకు కోరిన 150 ఎకరాల స్థల దానాన్ని ముఖ్యమంత్రి త్రోసిఐచ్చారు. పేదవిద్యార్థుల స్కాలర్ షిప్పులకుగా ఈ జాబిలి సంవర్ధంలో నిధి సేకరించవలసిం దిగా సలహాయిచ్చారు. విద్యావిస్తరంమీద జరుగుతున్న ప్రయోగాలు, దాని వివరాలు; బేసిక్ విద్యావిధానం, దాని వివరాలు; ఇంగ్లీషు భాషాప్రాముఖ్యం మున్నగు విషయాలలో శ్రీ సంజీవరెడ్డిగారు వెలిబుచ్చిన అభిప్రాయాలు నిర్మొగమాటంగా వున్నాయి. జిల్లాకొక పాలిటెక్నిక్, సూరు మైళ్లకొక వైద్యకళాశాల, రాష్ట్రానికి పెద్ద ఇంజనీరింగు కళాశాలలు అవసరమని ముఖ్యమంత్రి అభిప్రాయం. అంతు వల్లనే 15 మైళ్లలోని గుంటూరులో జనరల్ హాస్పిటల్ వుండగా, విజయవాడలో మరొక పెద్ద ఆస్పత్రి కోరడం అర్థరహితం అన్నారు ముఖ్యమంత్రి.

కళాశాల రజతోత్సవసభకు ఆరోగ్య మంత్రి శ్రీ శివరామప్రసాద్ అధ్యక్షతవహించారు. స్టూడెంట్సుయూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. రవీంద్రనాథ్ సదస్యులకు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు బి. యస్. రావు, కుమారి కె. అన్నపూర్ణ, ఎన్. బి. పి. కృష్ణ మాచార్యులు, ఎం. లక్ష్మణరావుగారలు స్వాగతాభినందన వినతిపత్రాలు సమర్పించారు. మంత్రులతోపాటు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు గూడా వుపన్యసించారు. క్రీడాసంఘ కార్యదర్శి శ్రీ బాబురావు రక్షణనిధికి 5,116 లు సమర్పించారు. కామర్సు కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీనారాయణగారి వందనసమర్పణంతో అపూట కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

అనాటి సాయంకాలము, మరురోజు గూడా ఈరజతోత్సవసంచర్యంలో ప్రత్యేక సభలు సమావేశాలు జరిగాయి.

ముఖ్యమంత్రి, గవర్నర్ల రాష్ట్రపర్యటన

రక్షణనిధి సేకరణ, రక్షణకృషిలో ప్రజలసుత్తేజపరచుటకు ఈ వారంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి విహారులో ప్రారంభించి నెల్లూరువరకు కోస్తా ప్రాంతములో పర్యటిస్తుండే; గవర్నరు శ్రీ వీరభద్రయ్యలు సంచారం పూర్తిచేసుకొని, అనంతపూరు పర్యటన ప్రారంభించారు.

కర్నూలులో రక్షణనిధికి ప్రజల స్పందన సహకారానికి గవర్నరు శ్రీ వీరభద్ర తనసంతృప్తిని వెలిబుచ్చారు. ఇంతా ఆ జిల్లాపరిషత్తు గవర్నరుకు సమర్పించింది రూ 50,000 లు మాత్రమే!

ముఖ్యమంత్రి మాత్రం రక్షణనిధి విషయంలో గ్రామాలలోని పుత్సాహం, గ్రామస్థులలోని దీక్ష పట్టణాలలో కనుపించడం లేదని విమర్శించారు. అంతేగాదు ధనికులు మంచుకొవడంలేదనిగూడా వ్యాఖ్యానించారు. "దేశభద్రత ప్రమాదకరపరిస్థితిలో వున్నపుడు, తమ ఆస్తులకు పి మాత్రం రక్షణ వుంటుందో ధనికులు ఆలోచించాలి" అని ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యమంత్రికి ప్రతిరోట రక్షణనిధికి ముడువులు చెల్లించబడినవి. కాని అపేపిచారికి సంతృప్తి కల్గించలేదు. పిలారులో రక్షణనిధికి 60 వేలుమాత్రమే సమర్పించబడినది. బోధన్ కార్మికులు 4 లక్షలరూపాయలు యివ్వగా, పిలారు యిచ్చేది యింతేనా? అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

గుంటూరు మురుగు నీటిపథకం

108 లక్షల 33వేల గుంటూరు మహానగర మురుగునీటి పథకానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 24 తేది శంకుస్థాపనచేసారు. ఈ స్కీము పూర్తిఅయినపుడు దీని నిర్వహణకు ఏటా 1,77,000 లు ఖర్చవుతుంది. ప్రస్తుతం ఈ స్కీము మొదటి పథకం మాత్రం అమలు జరుగుతుంది; దీనికి 59 లక్షల 24వేలు ఖర్చుకాగలదు. ఈ స్కీము 1991 లో పిర్పిడే 3 లక్షల గుంటూరు జనాభా అపసరాలకు పరిపోతుంది. 103 లక్షల ఖర్చుతో సమగ్ర మంచినీటి పథకం యిదిపరకే అమలుజరిగింది.

పదివేలమంది హాజరైన ఈ శంకుస్థాపనోత్సవంలో శ్రీ వేబ్రోలు హనుమయ్య ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి,మునిసిపాలిటీల మంత్రి శ్రీ అంబాటి వెంకట్రామయ్య గారలను మాలాలంకృతులను చేసారు. సభకు శ్రీ వెంకట్రామయ్యగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రభుత్వ అస్థాన పండితుడు శ్రీ కాశీ కృష్ణాచార్యులుగారు ఈ కార్యక్రమానికి హాజరైన పెద్దలలో ఒకరు. ప్రజారోగ్యశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ రాంగోపాల్, మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు వి. సూర్యనారాయణరావుగారలు ఈస్కీము అవసరాన్ని, ముఖ్యాంశాలను నివేదించారు.

ఈ శంకుస్థాపనకు ముఖ్యంత్రి వుపయోగించిన వెండికాసిని రక్షణనిధికి వేలం వేయగా తపరంగ్ జాబ్‌మిల్స్ అధిపతి శ్రీ కాన్కరాజు రూ 3,500 లకు కొన్నారు. అట్లనే ముఖ్యమంత్రి గౌరవార్థం జరిగిన విందులో వారికివేయబడిన పూలమాలను శ్రీ వి. ఎన్. కృష్ణ రూ 2,000 లకు కొన్నారు.

ఆంధ్ర చేనేత సహకార సంఘ ఎన్నికలు

పదకొండు ఆంధ్రజిల్లాలకు సంబంధించిన ఆంధ్ర చేనేత సహకారసంఘ త్రైవార్షిక ఎన్నిక, విజయవాడలో గందరగోళంగా జరిగింది. ఇది కేవలం చేనేతరంగానికి పరిమితం కావలసినదైనా, కాంగ్రెసు గ్రూపు రాజకీయాలు యిందులో ప్రవేశించి, అన్ని జిల్లాలలో కొంత సంచలనాన్ని కల్గించినవి. ప్రతిజిల్లాలో శీఘ్రమైన ప్రచారము, సభ్యుల నిర్బంధ పిచ్చాలు పూర్తిగా అమలుజరిగాయి. శ్రీ ప్రగడ కోటయ్యవర్గం అధికార కాంగ్రెస్‌వర్గంగా; శ్రీ హుదాని సోమప్ప వర్గం శ్రీ సంజీవయ్యగ్రూపుగా వ్యవహరించాయేమోనపిస్తుంది. ఎన్ని కనిర్వహణలో న్యాయం పాటింపబడలేదనే విమర్శలుగూడా వెలసేగాయి. కడపకు ఈ సంఘం ప్రస్తుతం అధికారంలోవున్న శ్రీ ప్రగడ కోటయ్య వర్గానికే స్థిరపడింది. ఎన్నిక జరిగిన 12 స్థానాలలో 8 కోటయ్యవర్గానికి, 4 సోమప్ప వర్గానికి పడ్డాయి. చిత్తూరు, అనంతపూరు, కర్నూలు, నెల్లూరు సోమప్పకు; తక్కిన జిల్లాలు కోటయ్యకు అనుకూలమైనవి. ఇందులో నెల్లూరు జిల్లాలోని అధికారవర్గానికిచెందిన ప్రతినిధులు సమావేశంలోపాల్గొనే అవకాశం లేకపాయింది.

ఎన్నికైన సభ్యులు:– కాసిన బసవరాజు (శ్రీ కాకుళం), ఆర్. జగన్నాధరావు (విశాఖ), బి. పిరభద్రరావు (తూ. గోదావరి), ఎం. రాజిపిరయ్య (వ. గోదావరి), బి. కావనారాయణ (కృష్ణ), ఆర్కల కోటయ్య (గుంటూరు), పి. రంగయ్య (నెల్లూరు), వి. కె. సంజీవమొదలియార్ (చిత్తూరు), సి. పి. వెంకటస్వామి(అనంతపురం), ఎం. వెంకయ్య(కడప), కె. పి. సుంకయ్య(కర్నూలు), కె. వెంకటసుబ్బయ్య (జనరల్),

బాపినీడు అస్వస్థత

20 తేది విశాఖపట్నంనుండి పిలారుకు ప్రయాణంచేస్తుండిన శ్రీ మాగంటి బాపినీడు

కీర్తిశేషులు

(4-వ పేజీ కొరవ)

భక్తుడు, పత్రికారచయిత. శ్రీ ముట్నూరి కృష్ణారావుగారిఅనంతరం కొంతకాలం 'కృష్ణాపత్రిక' సంపాదకత్వం వహించినవారు.

శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడు

సహకారసంఘాల రిజిస్ట్రారుగా రిటైరై, ఆంధ్రవిశ్వవిద్యాలయ గ్రామీణ ఆర్థిక విభాగాధిపతిగా పని చేస్తుండిన శ్రీ కందిరట్టు సుబ్రహ్మణ్యం నాయుడుగారు 16 తేది వాల్టేరులో మరణించారు. వారి వయస్సు 61 సంవత్సరాలుమాత్రమే. పమర్థుడైన అధికారిగా పేరుపొందినవారు శ్రీ సుబ్రహ్మణ్యంనాయుడు. నిర్జారు జిల్లా కోపూరుకాలాకా ఊటుకూరు వ్యవస్థాపకులు. వారి కుటుంబానికి మా సానుభూతి.

సామర్లకోట వద్దకు వచ్చునప్పటికి అస్వస్థులైన కారణంగా, అచ్యుత హాస్పిటల్‌లో చేర్పించబడి, కోలుకుంటున్నారు.

పొన్నూరు మునిసిపాలిటీ

పొన్నూరు-నిడుబ్రోలులను కలిపి మునిసిపాలిటీ చెయ్యాలనే ప్రభుత్వ ప్రతిపాదనకు; శ్రీ కె. వెంకయ్య అధ్యక్షతన జరిగిన పొన్నూరు పంచాయతీ సమావేశంమాత్రం తన సమ్మతిని తెలిపింది. నిడుబ్రోలు పంచాయతీ దీనికి యింకా సుముఖంగా వున్నట్లు లేదు.

అలగేశా పర్యటన

కేంద్ర ఖనిగేషశాఖలో మంత్రి శ్రీ ఓ. వి. అలగేశా ఆంధ్ర జల విద్యుచ్ఛాఖామాత్యులు శ్రీ పి. సి. సుబ్బారెడ్డి, ఆంధ్ర చీఫ్ ఇంజనీర్లతో కలసి 19 తేదినుండి నాలుగురోజులపాటు శ్రీశైలం, నాగార్జున సాగరం, పోచంపాడు, పులిచింతల ప్రాజెక్టు స్థలాలను పరిశీలించారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న తీవ్రమైన విద్యుచ్ఛక్తి కారణసహాయార్థం ప్రాజెక్టు స్థలంలో అప్పటికే 40 అడుగుల నీరు వున్నందున, ఇక పిమాత్రం అలస్యమైనా శ్రీ శైలం నిర్మాణమే సాధ్యం కాబోవచ్చునని శ్రీ అలగేశాకు మన ఇంజనీర్లు నివేదించారు. నాగార్జునసాగర్ రెండవ దశనుగూర్చి గూడా చెప్పారు.

శ్రీ అలగేశా హైకరినిబట్టి శ్రీశైలం జలవిద్యుత్పథకానికి, పోచంపాడు ప్రాజెక్టుకు త్వరలో కేంద్రం తన అమోదాన్ని తెల్పే అవకాశాలు కనబడుతున్నది. నాగార్జునసాగరంకుడకునాపమేమిగిలేట్లుంది.

ఆంధ్రగ్రంథాలయసంఘం

పాలకవర్గ సమావేశం శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. సూత్ర సంవత్సర కార్యవర్గానికి శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షులుగా, శ్రీ నాగినేని వెంకయ్య ఉపాధ్యక్షులుగా, శ్రీ గడ్డిలింగయ్య కోశాధికారిగా, శ్రీ పాతూరు నాగభూషణం కార్యదర్శిగా, శ్రీ రా. సూర్యనారాయణశాస్త్రి సంయుక్త కార్యదర్శిగా; శ్రీ మహీధర జగన్మోహనరావు, వి. వెంకటరామారావు సహాయ కార్యదర్శులుగా; శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు, శ్రీ మాజేటి రామచంద్రరావు, శ్రీ వెలగా వెంకటవ్వయ్య, ఉప్పలూరి వెంకటేశ్వరరావుగారలు సభ్యులుగా ఎన్నుకోబడినారు.

రాష్ట్ర మహానభ పశ్చిమ గోదావరిలో జరుపుటకు శాసనసభ్యుడు శ్రీ చింతలపాటి సీతారామచంద్ర వర్మప్రసాదమూర్తిరాజా గారిఆహ్వానాన్ని కృతజ్ఞతతోఅంగీకరిస్తూ; 1963 మే లోగా దానిని జరుపవలసిందిగా వారిని కోరుతూ తీర్మానించారు.

కావలిసమీపంలో ఘోరమైన లార్రీ ప్రమాదం

డ్రైవరు క్లీనర్లతోసహా లారీలోవుండిన 6 మంది దుర్మరణం

రోడ్డుమూత హెచ్చరికలేని కారణంగా సంభవించిన విపత్తు!

(మా కావలి విలేఖరి)

కావలికి ఉత్తరంగా అరవమైలులో పేటూరుపాడువద్దవున్న రైల్వే లెవల్ క్రాసింగు సమీపాన బ్రంకురోడ్డుమీద 25 వ తేదీ మంగళవారం రాత్రి షుమారు 10-11 గంటల మధ్య M. S. X. 4108 లారీ పాతరోడ్డుకు అడ్డంగావున్న కాలువలోపడి ఘోరమైన ప్రమాదానికి గురి అయింది. డ్రైవరు, క్లీనరుతోసహా అందున్న ఆరుమంది చనిపోయినారు. ఇది నెల్లూరుకు చెందిన చంద్రా లారీసర్వీసని తెలుస్తూంది.

దీని బాడీలో ఏడిగా షుమారు 8000 లీటర్లు డీసిల్ ఆయిల్ గల టాంకువుంది. ఈ ఆయిల్ ఎస్సోకంపెనీకి చెందినట్లుగాను, లారీ మద్రాసులో మంగళవారం సాయంత్రం 6 గం. లకు విజయవాడకుగా బయల్దేరినట్లు ట్రిప్‌షీట్‌నుబట్టి తెలుస్తూంది. ప్రమాదము జరిగినపుడు బాడీలోని టాంకుకు, లారీమంకీబాక్సుకున్న మధ్య ముగ్గురు చలికి కూర్చునివుండినట్లు, ముందు సీట్లో మరి ముగ్గురు కూర్చునివుండినట్లు తెలుస్తూంది.

డ్రైవరు బహుశా క్రొత్తవాడు కావడం వల్ల, బారువూసి బాగావున్నట్లు కనపడే పాతరోడ్డుమీదికి లారీ మళ్ళించినట్లున్నది. ఈ రోడ్డుకు అడ్డంగా వానసీట్ల ప్రవాహానికి షుమారు 8 అడుగుల లోతున్న కాలువ తీసివున్నారు. లారీ దీనిలో ముంచుకుపడి నందున, వెడిగా వున్న ఆయిల్ టాంకు బలంగా ముందుకుజరిగి మంకీబాక్సు త్రోసుకొనివచ్చి ఇంజన్ను తుక్కు చేసింది. దీనితో ముందుసీటులోని ముగ్గురు, టాంకు - లారీటాపుమధ్య బాడీలో కూర్చొనివుండిన ముగ్గురు చితికిపోయినట్లు తెలుస్తూంది. ఆయిల్ ఎక్కువ నష్టముగాలేదు.

మృతదేహాలు వెలుపలికి తీయడానికి చాలాప్రయత్నము చేయవలసి వచ్చింది. ఇక్కడి గవర్నమెంటు ఆసుపత్రికి వాటిని తీసుకొనివచ్చి పోస్టుమార్టమ్ జరుపబడింది.

చనిపోయిన ఆర్గురిలో గుంటూరుజిల్లా అద్దంకికిచెందిన అమరా రామకృష్ణయ్య అను డ్రైవ్యాపారకని, అతనివద్ద రూ 3898 ల డబ్బు వుండినదని, దానిని అధికార్లు స్వాధీనంచేసుకున్నారని తెలుస్తున్నది. ఇతను కావలిలో ఎక్కాడట. మరణించినవారిలో మోచర్ల హరిజనుడొకరట. ఇంకొకరి జేబిలోవుండిన చీటీనుబట్టి అతను యం. శ్రీనివాసులు అని, నెల్లూరువాడు అని తెలుస్తూంది. చనిపోయినవారిలో ఎస్సోకంపెనీ ఉద్యోగికూడా ఒకరని తెలుస్తున్నది.

ప్రమాదం జరిగిన పాతరోడ్డుమీద ప్రమాదమని మూసివేసినట్లు తెలియజేసే గుర్తులున్నట్లు కనబడవు. అదీగాక రాత్రి పూటకొత్తవారు డ్రైవర్లనుబోట్లుకంటే పాతరోడ్డే బాగావున్నట్లు అనుకోవడానికి అవకాశంవుంది. దీనినిలానేవదిలేస్తే ఇంకా ఘోరమైన ప్రమాదాలు జరుగవచ్చు. హైవేస్ వారు దీనిని తక్షణం మూసివేసి అడ్డంగా గోడ నిర్మించడం అవసరం.

ప్రమాదం జరిగినచోటుకు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కృష్ణమాచారి, కందుకూరి డి.వై.ఎస్.పి. శ్రీ కె.యల్.రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఇ. విశ్వపతి, గూడూరు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. మహమ్మద్ ఖాసింవచ్చి దర్యాప్తుచేస్తున్నారు.

సరిహద్దు సమరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలలో ఆత్మవిశ్వాసం ఏమాత్రం సడలలేదని, భారతదేశంపట్ల వారి అభిమానము, విశ్వాసము ఏమాత్రం మొక్కవోలేదని గూడా రుజువవుతున్నది. ఇది శుభసూచన.

చైనావారి అబద్ధాలకు అనేక రూపాలు!

ఇంతవరకు 608 మంది భారతీయ ఖైదీలను చైనా మన స్వాధీనం చేసింది. ఇంకా తమవద్ద 2156 మంది భారతీయ ఖైదీలున్నట్లు చైనా రెడ్‌క్రాస్ సంఘం ప్రకటించింది. వీరందరినిగూడా చైనా క్రమంగా మన స్వాధీనం చేయవచ్చు. ఇందులో ఎక్కువభాగం లడక్‌కు చెందినవారు వుండవచ్చునని భావించబడుతున్నది. చైనా స్వాధీనంచేసుకున్న మన ఈ యుద్ధఖైదీల సంఖ్యనుబట్టే, చైనాదురాక్రమణ ఎంతఆకస్మికంగా, ఎంతఅమానుషంగా జరిగింది అర్థమవుతుంది. భారతదేశంపై తాము దురాక్రమణ జరుపలేదని, భారతదేశమే తమపై దురాక్రమణ జరిపిందని, ఆత్మరక్షణకు తమ సరిహద్దు రక్షకదళం పోట్లాట జరిపిందని చైనా చేసే [illegible]న, హేయమైన ప్రచారానికి చైనా [illegible]న్న ఈ భారత యుద్ధఖైదీల సంఖ్యే ప్రత్యక్ష తార్కాణం. తాము దురాక్రమణ జరపలేదంటూనే, చైనా ప్రభుత్వం తమపై భారతదేశం దురాక్రమణ జరుపకుండనే భయంతో, తామే ముందు యుద్ధానికి దిగినట్లు చైనా నాయకులు బ్రిటిష్ రాజకీయవేత్త మాల్కం మెగ్డొనాల్డుకు చెప్పారట. చెప్పేమాట సత్యమైతే అదిఒక రూపంలోనే వుంటుంది; కాని చైనావారి అబద్ధాలకు అనేక రూపాలు!

లడక్‌లో తిష్ఠ

లడక్‌లో మాత్రం చైనా ఈనాటికి గూడా, ఆక్రమించుకున్న ప్రాంతాలలో, అంటే దాదాపు 15000 చ. మై. భూభాగంలో, తిష్ఠవేసుకొనివున్నది.ఒక్కఅడుగు గూడా వెనుకకు వేయలేదు. చైనా శాంతికాంక్ష, సామరస్యపై ఖరి రుజువుకావలసింది యిచ్చటనే. యుద్ధముతోనుండి మనం వెనుదిరగవలసిన అవసరం కలిగేది లేనిది యిచ్చట చైనీయులవలంబించే వైఖరిపై ఆధారపడివుంటుంది. అందువల్ల ప్రస్తుతానికి మనం యుద్ధంమధ్యలో వున్నట్లే భావించవలసివుంటుంది.

చైనా కబళించిన దానిలో పాకిస్థాను భాగంగూడా!

పాకిస్థాను గూడా చైనా దురాక్రమణకు అతీతంగాదని ఇవాలంలో వచ్చినవార్తలు తెల్పుతున్నవి. లడక్‌లో చైనా ఆక్రమించుకున్న భూభాగంలో, పాకిస్థాను ఆక్రమిత కాశ్మీరులోని వేలాది చదరపుమైళ్ళ ప్రదేశముగూడా వున్నట్లు తెలుస్తున్నది. ఇది గిల్జిత్ ప్రాంతం. చైనాతో భుజాలురాసుకుంటూ, కష్టసమయం అనరాగా తీసుకొని ఇండియాను బెదరిస్తున్న పాకిస్థాను నాయకులు యిది విస్మృమ గొలిపిందట. చైనా ప్రమాదం ఒక్క భారతదేశానికేగాదు, ఈ ఉపఖండానికంతా అనే కనువిప్పు పాకిస్థాను నాయకులకు యిప్పుడైనా కలిగితే, అది ఉభయదేశాలకు శ్రేయస్కరంగా వుంటుంది.

టిబెట్‌లో సంచలనం

సరిహద్దులో సంఘర్షణలు లేకపోయినా, మన సరిహద్దుపొడవునా రాడార్లను (విమానాలరాకను పసికట్టే ఆధునిక యంత్రాలు) అమర్చడం; జెట్ విమానాలను కేంద్రీకరించడం; పెట్రోలు, కిరోసిన్ వగైరాల స్థావరలను ధారావాహినిగా చేర్చుకోవడం; చైనా మిలిటరీ ట్రక్కుల సంచలనం- యివన్నీ ఆందోళనను కల్గిస్తున్నవి. ఈ ప్రయత్నమంతా దేనికి అనేది తెలియుటలేదు. టిబెట్‌లో పూర్తిగా సైనిక వాతావరణం నెలకొనడాన్నిబట్టి, విమాన దాడుల రక్షణ ప్రచారం జరుగుతున్నదాన్నిబట్టి, చైనా మరొకదాడికి సన్నద్ధమవుతున్నదా అనే అనుమానాలకు ఆస్కారం కలుగుతున్నది. కాని ఆ దాడి ఎటువైపు, ఎవరిమీద అనేది పూహించలేము.

కాని చైనాకన్ను సిక్కిం భూటాన్లమీద పడిందా? అని సందేహించడం గూడా జరుగుతున్నది. ఇవి భారత రక్షణలోవున్న హిమాలయ పర్వతరాజ్యాలు. వీటిని ముట్టడించడమంటే, భారతదేశంమీద దాడి జరపడమే అవుతుంది. దీనికి మన వ్యూహం సిద్ధంగానేవున్నది. సిక్కింరాజధాని గాంగ్‌టక్ చేరుకున్న భారతీయ పత్రికా విలేఖరుల కథనంప్రకారం, సిక్కింలో గూడా అత్యవసరపరిస్థితి ప్రకటించబడినా ప్రజాజీవితం మామూలుగానే వున్నదని, దేశరక్షణకు అందరూ సమైక్యంగా సిద్ధముగా వున్నారని తెలుస్తున్నది. సిక్కింలోని చూంబిలోయలోకి చైనీయులు చొచ్చుకొని రావాలంటే, సిలిగురిని సుమ ఒక్కటే మార్గం. కాని ఇచ్చట మనవాళ్ళు బలంగా, అప్రమత్తంగావున్నారు. అందువల్ల నేఫాలోని సీలాలోచేసినట్లు, చైనీయులు యితరప్రక్కమార్గాలను అన్వేషించవచ్చు. దీనికిగూడా మనవాళ్లు తయారుగా వున్నారు.నేఫాలోని బమెంగ్ డివిజనులో చైనీయులతో కలిగిన అనుభవం తర్వాత, సిక్కింలో ప్రమత్తత ఏమాత్రం వుండదని మన విలేఖరుల విశ్వాసం.

ఏమైనా చైనాసవాల్ భారతదేశానికి తొలగిపోలేదు.

దేశంలో ప్రబోధం

సరిహద్దులలో పరిస్థితి ఈవిధంగా వుంటే, దేశంలో యుద్ధకృషి నిర్విరామంగా జరుగుతున్నది. నాయకులు దేశమంతా పర్యటిస్తూ, ప్రజలను తమ ప్రబోధాలతో చైతన్యవంతులను చేస్తున్నారు. నేఫాలో మనం కోల్పోయిన ప్రతిష్ఠను తిరుగా పొందేవరకు విశ్రమించకూడదని రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ ప్రబోధించారు. భారతగడ్డపై ఒక్కచైనీయుడున్నా యుద్ధవిరమణలేదన్నారు. చైనా రాజీ ప్రతిపాదనలను మనం అంగీకరించడమంటే మన వినాశాన్ని మనం తెచ్చుకోవడమేనని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీఅన్నారు. తాత్కాలికంగా యుద్ధవిరమణ జరిగినా, రాజీ సంప్రతింపులు సాగుతున్నా, చైనాతో యుద్ధం ముగిసినట్లు భావించకూడదని అందరూ హెచ్చరిస్తున్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనుటకు సిద్ధంగా వుండమని వ్యాఖ్యానిస్తున్నారు. వీరి ప్రకటనలను బట్టి మన పరీక్షాసమయం ముందున్నదని, యుద్ధం ముగిసిపోలేదని, అది సుదీర్ఘమైనదని గ్రహించవలసివుంటుంది.

ప్రధాని శ్రీ నెహ్రూమాత్రం ఈ వారమంతా విదేశీ పత్రికావిలేఖరులకు ఇంటర్వ్యూలివ్వడంలో నిమగ్నులైనారు. శాంతినికేతనానికి పోయివచ్చారు. బ్రిటిష్ వారపత్రిక 'న్యూస్టేట్స్‌మన్ అండ్ నేషన్' సంపాదకుడు శ్రీ కింగ్‌స్లే మార్టిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని శ్రీ నెహ్రూ వెలిబుచ్చిన అభిప్రాయాలనుబట్టి, లడక్‌లో చైనాను వైదొలగించుటకు ఆయుధ సంఘర్షణ అవసరం వుండకపోవచ్చునని, సంప్రదింపులద్వారా దానిని సాధించవలసి వుంటుందని వారు అభిప్రాయపడుతున్నట్లు తోస్తుంది. సాధ్యమైతే అంతకంటే వుత్తమమైనమార్గం వుండదు. యుద్ధాన్ని అభిలషించే వున్మాదులెవరుగూడా వుండరుగాని, చైనాపట్ల మన భ్రమలు గతంలోవలె మనలను విషమ పరిస్థితులకు గురిచేయకూడదనేది ప్రతిఒక్కరి కోర్కె.

పశ్చిమరాజ్యాల సాయం

దీర్ఘకాల ఆయుధసహాయానికి సంబంధించి పశ్చిమరాజ్యాల స్థిరసంకల్పము, వుత్సాహము సడలినవాలని ఊహాగానాలు జరిగాయి- కెన్నడీ, మాక్మిలన్‌ల సమావేశ పర్యవసానాన్నిబట్టి. పరిస్థితులనుబట్టి అవసరాలనుబట్టి వీటిసరఫరా వుంటేట్లున్నది. కెనడాప్రధాని చెప్పినదానినిబట్టి బహామా సమావేశంలో పశ్చిమరాజ్యాలు ప్రస్తుతం 50కోట్లుమొదలు 60 కోట్లరూపాయలవరకు విలువగల ఆయుధాలు సరఫరాచేయుటకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. మన దేశంలో అమెరికా రాయబారి ఆచార్య గాల్‌బ్రెత్ ప్రకటనప్రకారం ఆయుధ సరఫరాకు కాశ్మీర్సమస్య ముడిపెట్టబడడం లేదని తెలుస్తున్నది. కాని బ్రిటన్‌మాత్రం భిన్నవైఖరిని అవలంబిస్తున్నట్లున్నది. ఏమైనా పశ్చిమరాజ్యాల సహాయం పూర్వంవలె వారంతటవారుగా వుత్సాహంతోయిచ్చే దిగాగాక; మనం కోరేదాన్నిబట్టి పరిమితంగా వుండగలదేమోననిపిస్తుంది. అది మనవైఖరినిబట్టి, విధానాలనుబట్టి, అవసరానుబట్టివుండవచ్చు.

వీరగాథలు

యుద్ధం తాత్కాలికంగానైనా ముగిసింది కాబట్టి, పరిస్థితులు మామూలుకు వస్తున్నవి కాబట్టి, మన సైనికులకు యిప్పుడిప్పుడు స్వస్థత చిక్కుతున్నది కాబట్టి, చైనీయుల నెదుర్కొనుటలో మనసైనికులు చూపిన ప్రతాపాలు వీరగాథలుగా వ్యాప్తిలోకి వస్తున్నవి. సరిహద్దుయుద్ధంలో మనకుండినదంతా మనసైనికుల శౌర్యప్రతాపాలేనని, ఈ విషయంలో ప్రపంచంలో ఏ దేశ సైన్యమూ మనసైన్యానికి దీటురాదని రుజువవుతున్నది. ముఖ్యంగా లడక్‌లోని చుషూల్‌లో జరిగిన వీరపోరాటము, అందులో భారతసైనికులు ప్రదర్శించిన సాహసపరాక్రమాలు వింటుంటే ఒడలు పులకరిస్తుంది, మహాభారత మనవల్లాటి పోరాటాన్ని, బొబ్బిలియుద్ధాన్ని మరపిస్తుందేమోననిపిస్తుంది. 18000 ల అడుగుల ఎత్తునవున్న ఈ ప్రదేశంలో, ఘోరమైన చలితో, కపాయి మనస్తత్వంగల శత్రుసేనతో ఒక్కసారి మన సైనికులు అహోరాత్రులు పోరు సలుపవలసి వచ్చింది. ఆఖరు సైనికులలో, చివరి నెత్తురుబొట్టు వున్నంతవరకు జరిగిన పోరాటమిది. ఈ ఒక్కచోటనే 800 మంది చైనీయులు నిహతులైనారు. ఆయుధాలను తెచ్చుకున్న వాహనాలలో, వీనుగలను మోసుకపోవలసి వచ్చింది చైనీయులు. ఇచ్చట మన సైనికుల పట్టం 108 ఆట. లడక్‌లో చైనీయుల పురోగమనాన్ని అడ్డింది చుషూల్. భారత సైనికులకు కీర్తితెచ్చింది చుషూల్. భారతీయులు గర్వించదగిన వీరగాథ చుషూల్. ఒక్క లడక్‌లోనేగాదు, ప్రతిచోటా భారత సైనికులు "విజయమో వీరస్వర్గమో"అనే సుదృఢదీక్షలో పోరాడారు. దేశభక్తి, ఆత్మత్యాగం వూహించని పరిధులలో ప్రదర్శితమైనది. ఈ భారత మహావీరులకు మన జోహారులు!

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-17

రుచికి! సువాసనకు!
... సాటిలేనిది ...
మీరు నిత్యమూ నమ్మకముగా వాడదగినది.
నేషనల్ కాఫీ పొడి
స్పెషల్ వక్క పొడి
... అన్నిషాపులలో దొరుకును ...
నేషనల్ కాఫీ వర్క్సు
[illegible] స్టోన్‌హౌస్‌పేట. నెల్లూరు.2

Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.